తీన్మార్
తెలుగు దినపత్రిక

## జ్ఞానం అంటే ఏమిటి ?

మానవ వాదానికి బీజాలు విజ్ఞాన శాస్త్రంలోనే ఉన్నాయి. ఏ మతం లోనూ లేవు. అందుకే జ్ఞానాన్ని మత రహిత స్థాయికి తెచ్చుకోవాలి. ప్రాపంచిక దృక్పథంతో, విశాల భావాలతో మానవ జాతి అంతా ఒకటేనని జన్యుశాస్త్రం అందించిన "జ్ఞానాన్ని" స్వీకరిస్తే ప్రతి ఒక్కరూ మానవవాదులే అవుతారు.మతం చుట్టూ తిరిగేదే 'జ్ఞానం' అనే ఆలోచన సమాజంలో బాగా నాటుకుపోయింది. ఏ దేశమైనా, ఏ మతమైనా ఇదే భావనని జనంలో స్థిరపరిచాయి. కానీ, కాలం గడుస్తున్న కొద్దీ జ్ఞానానికీ మతానికీ దూరం పెరుగుతూ వచ్చింది. జ్ఞానం – ఏ మతం చుట్టూ ప్రదక్షిణలు చేయదని సర్వ స్వతంత్రంగా ఎదుగుతుందని, తనను నమ్ముకున్న జనం ఎదుగుదలకు తప్పక తోడ్పడుతుందని తేలింది. మనిషి, మనిషిగా మారడానికి – మారి, నిలబడడానికీ, నిలబడి ఎదగడానికీ జ్ఞానం... అంటే విజ్ఞానం – నిరంతరం కృషి చేస్తూనే ఉంటుంది. అతణ్ణి ఈర్ష్య ద్వేషాల నుంచి, అసూయ ప్రతీకారాల నుంచి, మూఢనమ్మకాల నుంచి బయట పడేసి, నైతిక జీవిగా కొనసాగడానికి దోహదం చేస్తుంది.మానవ వాదానికి బీజాలు విజ్ఞాన శాస్త్రంలోనే ఉన్నాయి. ఏ మతం లోనూ లేవు. అందుకే జ్ఞానాన్ని మత రహిత స్థాయికి తెచ్చుకోవాలి. ప్రాపంచిక దృక్పథంతో, విశాల భావాలతో మానవ జాతి అంతా ఒకటేనని జన్యుశాస్త్రం అందించిన "జ్ఞానాన్ని" స్వీకరిస్తే ప్రతి ఒక్కరూ మానవవాదులే అవుతారు. విజ్ఞాన శాస్త్రాన్ని తన సృజనాత్మకతతో సాంకేతిక శాస్త్రంగా తీర్చిదిద్దుకోగల సామర్థ్యం కేవలం మనిషికే ఉంది. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచిని పెంపొందించడానికి మాత్రమే ఉపయోగించుకోవాలి. మనిషిలోని స్వార్థం వెర్రితలలు వేస్తే సాంకేతిక పరిజ్ఞానం మానవ వినాశనానికి దారితీస్తుంది. ఆ విషయం కూడా గుర్తుంచుకోవడం మంచిది. 'విజ్ఞానాన్ని, మత రహిత స్థాయికి ఎందుకు తీసుకుపోవాలి? మతం ఉంటే నష్టమేమిటి?' అని ఎవరైనా ప్రశ్నిస్తే అందుకు మనం ఈ విధంగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. అబద్ధాలతో నిజాలు జత కట్టవు. వాస్తవాలు ఊహల్లో తేలిపోవు. ఊహల్లో తేలిపోతే తేలిపోవచ్చు... కానీ, అవి అప్పుడు వాస్తవాలుగా మిగలవు.మత గ్రంథాలలో ఉన్న స్వర్గ నరకాలకు అడ్రస్‌లు లేవు. శతాబ్దాలుగా భక్తులెవరూ తమ దేవీ దేవతల మొబైల్ నెంబర్లు సంపాదించలేకపోయారు. గ్రహాలన్నీ దేవతలకు నివాసాలని అంటారు కదా? మరి, రాకెట్లలో గ్రహాంతరయానం చేసే మన 'మానవ మాత్రులకు' వారు ఎక్కడా కనప డరెందుకూ? అయినా, గతంలో విశ్వసించినట్టు గ్రహాలు దేవతల నిలయాలని ఇప్పుడు ఎవరూ విశ్వసించడం లేదు. ఇక్కడ భూమి మీద సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్లనే కొద్దిమంది పరిపాలకులు కోట్ల మంది జనాన్ని అదుపులో పెట్టగలుగుతున్నారు. మరి ఈ సాంకేతిక పరిజ్ఞానం దేవీ దేవతల మీద పని చేయడం లేదు. ఎందుకంటారా? వారు నిజంగా ఉంటే పని చేసేది. లేని వాళ్ళ మీద ఎలా పనిచేస్తుంది చెప్పండి ?అయితే, అందుకు కారణం కూడా ఉంది. భ్రమ భ్రమలతో కలుస్తుంది. వాస్తవాలు వాస్తవాలతో మాత్రమే అతుకుతాయి. నిన్న రాత్రి నిద్రలో కన్న కలలు ఇవ్వాళ రాత్రి కూడా కను – ప్రమాదం లేదు. కానీ, పొద్దున వాస్తవంలో మోటారు సైకిల్‌పై వెళుతూ రాత్రి కన్న కలలు కంటానంటే యాక్సిడెంట్ అవుతుంది. ఒక వాస్తవాన్ని భ్రమలతో కలుపుతానంటే ఇలాగే ప్రమాదాలు జరుగుతాయి. వాస్తవాల ఆధారంగా బతికే వాడికే, తనకు జ్ఞానం ఉందన్న స్పృహ ఉన్నవాడికే విజ్ఞానం అందుబాటులోకి వస్తుంది. మతాల మాయలో పడితే తెలివి తేటలు కాదు గదా మూర?త్వం అబ్బుతుంది! అప్పుడు అందుకు తగిన వేషం ఒకటి వేసుకుని ఎంచక్కా వ్యాపారం చేసుకోవచ్చు. సిగ్గూ ఎగ్గూ, నైతికత అన్ని వదిలేసినవాడు ఇక ఏం చేస్తాడూ? తోటి మనుషుల్ని మోసం చేస్తాడు. అన్ని మతాల గురువులు, ప్రభోదకులు, ముల్లాలు, పాస్టర్‌లు, పురోహితులు, ప్రవచనకారులు చేస్తున్న పని ఇదే!పాకే జంతువు నుండి పక్షి రావడం, వానరం నుంచి మనిషి రావడం అనేది వీరు తెలుసుకోరు. తెలుసుకున్నా అర్థం చేసుకోరు. ఆత్మ, జన్మ, పునర్జన్మల గూర్చిన పరిజ్ఞానమే 'జ్ఞానం' అని అనుకుంటూ ఉంటారు. ఆధునిక జన్యుశాస్త్రం చెప్పే వంశ పారంపర్య లక్షణాలు వీరికి విచిత్రంగా తోస్తాయి.వంద, రెండు వందల సంవత్సరాల చరిత్ర చూసుకుని మాది గొప్ప వంశం, మా కులం గొప్పది, మా మతం గొప్పది అని విర్రవీగడం హాస్యాస్పదమైన విషయం. ఇంకా వెనక్కి వెళ్ళి చూసుకుంటే వేల సంవత్సరాల క్రితం మన పూర్వీకులు ఎక్కడ ఉండేవారో, ఎలా ఉండేవారో, ఎటు నుండి ఎటు వలస వెళ్ళారో, వారి మత విశ్వాసాలేవో, ఎవరు ఎవరిని పెళ్లి చేసు కున్నారో ఎవరికి తెలుసు? అందువల్ల ఏదో రెండు, మూడు తరాల వంశ చరిత్ర చూసుకుని విర్రవీగడం మూర?త్వం అవుతుంది. ఇంకా కొంచెం వెనక్కి వెళితే, అందరమూ ఆ మహా మిశ్రమ మానవ జాతి నుంచి వచ్చిన వాళ్ళమేనని తెలుసుకుంటాం! మానవ వాదులుగా మారడానికి తెలుసుకోవాల్సిన మొదటి అంశం–జ్ఞాన గుళిక ఇదే !మార్పు అంతర్గతంగా వారిలోంచే రావాలి. వారు తమ వివేకాన్ని కొద్ది కొద్దిగా ఉపయోగిస్తూ ఉంటే, తప్పకుండా మార్పు వస్తుంది. దేనివల్ల ఈ సమాజం ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలోకి వచ్చిందో ముందు గ్రహించుకోవాలి. దేవుడు, దయ్యం, ఆత్మ, పరమాత్మ, ఆధ్యాత్మికత, ధ్యానాల వల్ల రాలేదు. కేవలం వైజ్ఞానిక స్పృహ తోనే, వైజ్ఞానిక పరిశోధనల తోనే వచ్చింది. ఇవే మనల్ని ఇంకా ముందుకు తీసుకుపోతాయి. మనిషి తను కష్టపడే తత్వాన్ని, నిజాయితీని, నైతికతను వదిలేస్తే ఎదురయ్యే ప్రమాదాలు చాలా ఉన్నాయి. వదిలేయకుండా ఉండగలగడమే జ్ఞానం!పొరపాటున జనం పెత్తందారీ వ్యవస్థకు లొంగిపోతే గనక, తీరని నష్టాన్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. ఇక్కడ మరొక పెద్ద ప్రమాదం పొంచి వుంది. పెత్తందారీ సంస్కృతి గనక సాంకేతిక శాస్త్రాన్ని తన ఆధీనంలోకి తీసుకుంటే, అది మానవ స్వేచ్ఛనే హరిస్తుంది. అంతే కాదు, మానవ జాతిని తుదముట్టించే ప్రమాదం కూడా ఉంది. పరిస్థితులు అంతగా విషమిస్తే వాటిని అదుపులోకి తేవడానికి అసలు మనిషే ఉండడు కదా? విజ్ఞాన శాస్త్రం రెండంచుల కత్తి లాంటిది. ఎటు వాడుతున్నాం? ఎంత వాడుతున్నాం? ఎలా వాడుతున్నాం? వంటివి తెలియాలి. విజ్ఞాన శాస్త్రాన్ని ఎలా వాడుకోవాలో తెలుసుకోవడమే జ్ఞానం. దీని మీద మత ఆధిపత్యం ఉండకూడదు. ఎందుకంటే, గతంలో ముక్కు మూసుకుని చేసిన తపస్సుల వల్ల ఎవరూ ఏమీ సాధించలేదు. ఇక ముందు కూడా సాధించలేరు. సాధించారని చెప్పుకునే మహిమలు కేవలం అసత్యాలు మాత్రమే! ఆ పద్ధతులు మానేసి మనిషి తనలోని స్వార్థాన్ని, కుత్సిత బుద్ధిని తగ్గించుకుంటే సత్వరం ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. చిత్తశుద్ధిగల యువతీ యువకులు హేతువాదులైతే, నిరీశ్వర వాదులైతే, సైన్సు కార్యకర్తలయితే...వారు రాజకీయంగా ఎదిగి అధికారం చేపట్ట గలిగితే ఈ ప్రపంచం రూపురేఖలు మారతాయి.

## గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

### – పార్టీలో చేరిన రాజానగరం గ్రామస్తులు


ఆలేరు టౌన్, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో సోమవారం మండలంలోని కొలనుపాక మధిర గ్రామమైన రాజానగరం గ్రామస్తులు 150 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవు అన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ దొంతి సోమిరెడ్డి, మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, వార్డు సభ్యురాలు సంపతి పద్మావతి, బిఆర్ఎస్



గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుల నియామకం






పాలేరు ప్రతినిధి, నవంబర్13 (తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం పాలేరు గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా తేదాల వీరస్వామి, అగ్రహారం ఎస్సి సెల్ అధ్యక్షుడిగా బుర్ర వంశీకృష్ణ, కిష్టాపురం గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా కనకం లింగయ్య లను నియమిస్తూ సోమవారం కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని మండల మాజీ



ఎంపీపీ ఎడవెల్లి ముత్తయ్య, కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు లు కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఎస్సి సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మాపై నమ్మకం ఉంచి మమ్మలని నియమించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావుకు మాపై నమ్మకం ఉంచి నన్ను ప్రతిపాదించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ శ్రీనివాసరెడ్డి, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సెట్ రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, కిష్టాపురం సర్పంచ్ పందిరి పద్మ సత్యనారాయణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## వైద్యం వికటించి వ్యక్తి మృతి

### – సిరిసిల్లలోని తారకరామా ఆసుపత్రిలో ఘటన



రాజన్న సిరిసిల్లా జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): కడుపులో పేగుకు పుండైందనిహొహొ జిల్లా కేంద్రంలోని తారకరామ హాస్పిటల్ కు వైద్యం కొరకు వెళితే వైద్యం వికటించి యువకుడు మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. బంధువులు, స్థానికులు తెలపిన వివరాల ప్రకారంహొకోనరావుపేట మండలం, నిమ్మపెల్లి గ్రామానికి చెందిన చిలుక భీమయ్య (55) ఎస్సి మాల కులస్థుడు. తన కడుపులో పుండైందని సిరిసిల్లా లోని తారకరామ హాస్పిటల్ కు వెళితే, పరిస్థితి చాలా క్రిటికల్ గా ఉందని, ఇక్కడ తప్ప మరెక్కడ వైద్యం చేయరాదని వెంటనే వైద్యం చేయాలని యాజమాన్యం సూచించారని తెలిపారు. వైద్యం చేయడాని 2 లక్షల డిపాజిట్ సైతం తీసుకున్నారని, వైద్యం చేసిన తరువాత ఓ కాలు పని చేయకుండా అయిందని సమాచారం. శని వారం ఆపరేషన్ అయిందని ఆదివారం బాగానే ఉన్నాడని,రాత్రి 2 గం"లకు సైతం బాగానే ఉన్నాడని, రాత్రి వేళ సరైన వైద్యం, వైద్య సిబ్బంది సేవలు అందక భీమయ్య మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కొంతమంది సందిట్లో సడేమియాలు ఆపరేషన్ చేసిన తరువాత గుండెపోటు వచ్చిందని, అందువల్లే మరణించాడని ప్రచారం చేయడం ఆసుపత్రి ప్రాంగణంలో కనిపించింది. ఈ మధ్య కాలం ఆసుపత్రుల్లో జరిగన ఇలాంటి ఘటనలన్నింటికి గుండెపోటు రావడమే కారణమని




తెలపడం పరిపాటిగా మారింది. ఇప్పటికై డబ్బులున్న ఇలాంటి ఆసూపత్రి యజమాన్యాలు డబ్బులకు కక్కూర్తి పడకుండా నిపుణులైన వైద్యులని నియమించుకోవాలని కోరుతున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన సమల్లా భుదేవి అనే మహిళ కి మూడునెలల కింద పేగుకు సంబంధించిన శస్త్రచికిత్స చేసిన మళ్ళీ పేగుకు సంభందించిన నొప్పి రావడంతో ఆమె మళ్ళీ అదే దవాఖానకు వచ్చి చూపెడుతే దవాఖాన సిబ్బంది పేగు మెలిక తిరిగింది అని వాళ్లకు చెప్పి వైద్యం చేస్తున్నారు. కానీ గ్రామస్థులు నాణ్యమైన డాక్టర్ లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని చెపుతున్నారు. అలాగే గత కొంత కాలం నుండి దవాఖానకు ఎలాంటి లైసెన్స్ లేదని ఈ మధ్యకాలంలో లైసెన్స్ తీసుకున్నట్లు చెప్తున్నారు. జరిగిన ఘటనపై జిల్లా వైద్యాధికారిని వివరణ కోరగా నివేదికను రేపు జిల్లా కలెక్టర్ సమర్పిస్తాం అని తప్పు ఎవరిది అనేది నిరూపణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.

## ఎన్నికల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### – జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): ఎన్నికల విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. సోమవారం ఆయన ఆలేరు నియోజకవర్గ సంబంధించి వాసాలమర్రి, భువనగిరి నియోజక వర్గం సంబంధించి గూడూరు అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలోని ఫ్లయింగ్ స్క్వాడ్ టీము, వీడియో సర్వైవల్ టీమ్, స్టాటిస్టికల్ సర్వైవల్ టీముల కంట్రోల్ రూమును సందర్శించి టీముల పనితీరును పరిశీలించారు. కంట్రోల్ రూము, ఎంసిఎంసి సెంటర్ సందర్శించి





ఎన్నికల నిర్వహణ, 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఎపిక్ కార్డుదారులకు సమాచారం, ఫిర్యాదుల పరిష్కారం, సి–విజిల్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను, రికార్డులను పరిశీలించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రభుత్వ విప్ గొంగిడి సునీత గెలుపుతోనే మరింత అభివృద్ధి



### – మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య

ఆలేరు టౌన్, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తోనే ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి జరగాలన్న, సంక్షేమం కొనసాగాలన్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలన్నారు. నియోజకవర్గాన్ని గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్ని విధాల అభివృద్ధి చేశారని, ఇంకా అభివృద్ధి జరగాలంటే సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఆరె మల్లేష్ గౌడ్, గొట్టం దయాకర్ రెడ్డి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు



ఆలేరు టౌన్, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, మహిళలు, పెద్దలు అందరూ స్వీట్లు పంచుకొని పటాకులు కాల్చుతూ సందడి చేశారు. సోదరులు ఆడపడుచులను ఆశీర్వదించి కట్న కానుకలు అందించగా భక్తులు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఇండ్ల ముందు వెలిగించిన దీపాలతో అంతట ఆనంద కాంతులు వెలిగాయి. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు





రాజాపేట, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, బేగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు 150 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఐలయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాగిర్తి రాజిరెడ్డి, గౌటే లక్ష్మణ్, ఆడెపు శ్రీశైలం, రాపోలు లక్ష్మారెడ్డి, గాడిపల్లి శ్రవణ్, జాల ఉపసర్పంచ్ గంధమల్ల నరసింహులు, మాజీ సర్పంచులు ఇస్తారి, అంకతి బాలయ్య, తదితరులున్నారు.

## బిజెపి ప్రచారం....పడాల శీను గెలుపు కోసం కృషి



రాజపేట, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో బిజెపి శ్రేణులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. పడాల శ్రీనివాస్ గెలుపు కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, బూరుగు వెంకటేష్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి గెలుపు కోసం

## కుర్రారం లో ప్రచారం







రాజపేట, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం సోమవారం మండలంలోని కుర్రారంలో జాల సర్పంచ్ ఇంచార్జ్ గుంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 300 మందితో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోను ఇంటింటికి వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద కెసిఆర్ సంక్షేమ పథకాలు గుర్తు చేసుకుంటూ మహిళలు ఆట పాటలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రేకులపల్లి మల్లారెడ్డి, జూకంటి బాలస్వామి, ఉప సర్పంచ్ బూత్కూర్ నర్సింహారెడ్డి, దామోదర్ రెడ్డి, రాపోలు మల్లారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మేడి శ్రీనివాస్, బొడ్డు భాస్కర్, ఎర్రగుంట కిషన్, పాండవుల లింగయ్య, నందా ఐలయ్య, ఎర్రగుంట యాదగిరి, వల్లూరి రవి, జంగిటి ప్రభాకర్, బాల్ద శేఖర్, మహేందర్, వెంకటేశం, స్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన జాల

## అమాలి సంఘం



రాజాపేట, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని జాల గ్రామానికి చెందిన హమాలీ సంఘం యూనియన్ నాయకులు సోమవారం ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధ మల్ల నర్సింహులు, మాజీ సర్పంచ్ మొగిలి ఇస్తారి, మాజీ ఉపసర్పంచ్ పారుపల్లి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లూరి శ్రావణ్ కుమార్, చెవిటి చంద్రయ్య, చెవిటి ప్రవీణ్, చెవిటి ప్రభాకర్, తదితరులున్నారు.

# అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

### – కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



చిట్యాల, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): అనుమానస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని వణిపాకల గ్రామానికి చెందిన వెలిజాల రమణ (55) అనే మహిళా అనుమానస్పద స్థితిలో మరణించారు. మృతురాలి భర్త వేలిజాల భాస్కర్ గత 15 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించారు. అప్పటి నుండి ఒక్కతే తన ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. సోమవారం రోజు సాయంత్రం అయిన కూడా రమణ ఇంట్లో నుండి బయటికి రాకపోవటంతో అనుమానంతో పక్కింటి వారు ఏమైంది బయటికి రాలేదని, తలుపు తెరిచి చూడగా రమణ మంచం మీదపడి ఉన్నది. అప్పటికే మరణించినట్లు గుర్తించారు. మృతురాలికి ఒక కొడుకు, ఒక కుతూరు ఉన్నారు. కొడుకు వెలిజాల భార్గవ్ ఇచ్చిన పిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ ఈ.రవి తెలిపారు.

# సీఎం కేసీఆర్ పాలనకు

# చరమగీతం పాడాలి

ధర్మపురి, : రాష్ట్రంలో కొనసాగుతున్న సీఎం కేసీఆర్ పాలన నుంచి ప్రజలు విముక్తి పొందడం కోసం ప్రతి ఒక్కరం చేయి కలుపుదా మని డీసీసీ అధ్యక్షుడు, ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి అడ్లూరి లక్ష్మణ్కుమార్ అన్నారు. స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం లక్ష్మణ్కుమార్ హాత్ సే హాత్ జోడో అభియాన్ను పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతిని ధులు, నేతలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ నేతలు, కా ర్యకర్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆయన యాత్ర ని ర్వహించారు. దేవాలయం వద్ద నుంచి ప్రారంభించిన యాత్ర అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ బీ ఆర్ఎస్ బందిపోట్ల రాక్షస సమితిగా మారిందని ఆరోపించారు.

# ఆలేరులో కాంగ్రెస్ కు టిడిపి మద్దతు



రాజపేట, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య కి తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శుల నిర్ణయం మేరకు బేశరత్తుగా సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ఆదివారం నిర్ణయం తీసుకున్నారు. నారా చంద్రబాబునాయుడు అరెస్టు విషయంలో ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రమేయం ఉన్నటువంటి పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తీర్మానించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు మద్దతును ప్రకటించామని తెలియజేశారు. తదుపరి ఐలయ్య ని పిలిచి వారికి సన్మానం చేసి మద్దతు తెలిపారు. తెలుగుదేశం పార్టీ తీసుకున్నటువంటి నిర్ణయాన్ని హర్షిస్తూ ఇది తనకు దీపావళి కానుకగా అభివర్ణించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదేవిధంగా కలిసిపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు అనంతల నరసింహారెడ్డి, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, మండల పార్టీ కార్యదర్శి కళ్లెం బాబురావు, యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, బొమ్మలరామారం మండల పార్టీ అధ్యక్షులు చాగంటి బాల నరసింహ, మోటకొండూరు మండల పార్టీ కార్యదర్శి గడ్డం అంజయ్య, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి, ఆత్మకూరు మండల పార్టీ కార్యదర్శి సామకృష్ణారెడ్డి, గుండాల మండల పార్టీ అధ్యక్షులు పోలాస వెంకన్న, గుండాల మండల పార్టీ కార్యదర్శి కొర్ని బాబు రావు, రాజపేట మండల కన్వీనర్ శీలం శ్రీనివాస్ రెడ్డి, వంగపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎడపల్లి సత్తయ్య, పార్టీ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి, కోలా వెంకటేష్, తదితరులున్నారు.

# నిరంతర నిఘా తప్పని సరి ఉండాలి

### – పోలీస్ అబ్జర్వర్ ఆదేశాలు జారీ







భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉండాలని పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ నిఘా టీములకు సూచించారు. సోనువారం ఆయన కలెక్టరేటులో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్టి, విఎస్టి, ఎస్ఎస్టి కంట్రోల్ రూమ్ పని తీరును పరిశీలించారు. నిఘా పరిష్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం అక్రమ రవాణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. అనంతరం కంట్రోల్ రూములో సి -విజిల్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర రావు ఉన్నారు.

# బిజెపి ప్రచారంతో మార్మోగిన ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో అన్ని వార్డుల పరిధిలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మొదలైన ప్రచారం వీధి వీధికి నడిచింది. రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, కాంగ్రెస్ బీఆరెస్ కవల పిల్లలని, వీళ్ళు రాష్ట్రానికి పట్టిన అరిష్టమని అన్నారు. వీళ్ళ పాలనలో నియోజకవర్గానికి ఏం చేశారో శ్వేతపత్రం విడుధల చేసి, దమ్ముంటే అప్పుడు ఓట్లు అడగాలని అన్నారు. బిజెపి పాలనే ఈ దేశానికి రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని, జాతీయభావముతో ప్రతి ఒక్కరు బిజెపి పార్టీకి ఓటు వేసి బిజెపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అనంతరం పట్టణాధ్యక్షులు బూడిద నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఈసారి ఇబ్రహీంపట్నం గడ్డమీద కాషాయ జెండా ఎగురవేస్తామని, ప్రపంచమంతా మోడీ మానియా తో ఊగిపోతోందని, సంక్షేమపథకాలే బీజేపీని గెలిపిస్తాయని, మచ్చలేని నాయకుడు నోముల దయానంద్ గౌడ్ ను గెలిపించేందుకు అందరం బిజెపికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో దళిత మోర్చా అధ్యక్షులు కొప్పు బాషా, వనపర్తి జిల్లా కన్వీనర్ బోసుపల్లి ప్రతాప్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షలు పోరెడ్డి నర్సింహా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు నిట్టూ శ్రీశైలం, కార్తీక్ గౌడ్, బిజెవైఎం నాయకులు మహేందర్, జిల్లా, అసెంబ్లీ, మండల, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

### – బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం రోజు మూడు గంటలకు కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభలో పాల్గొంటారని అన్నారు. బీఫామ్ ఇచ్చి నన్ను ప్రజల్లోకి పంపిన బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కి బహుమతిగా ఇస్తానన్నారు. నియోజకవర్గంలో భారీ జనసమీకరణ జరుగుతుందని సుమారు 70000 వేల మంది పాల్గొనే విధంగా సభా ప్రాంగణాన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కెసిఆర్ ప్రస్తుతం ఇస్తున్న సంక్షేమ పథకాలే కాకుండా రాబోయే కాలంలో అమలు చేసే మరిన్ని పథకాలను ఇబ్రహీంపట్నం అభివృద్ధి కొరకు అవసరమయ్యే మరిన్ని కార్యక్రమాలను చేపట్టే విధంగా ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. సభ విజయవంతంలో ప్రతి ఒక్కరూ క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. బహిరంగ సభకోసం నియోజకవగం లోని ప్రతి ఇల్లు, ప్రతి ఊరు కదలాలని అన్నారు.

# బీఆస్ఎస్ లో చేరిన వైఎస్ఆర్టిపి జిల్లా నియోజకవర్గ నాయకులు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దూసరి వేణు ప్రసాద్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు తాళ్ల సాయికుమార్ గౌడ్, రాష్ట్ర యువజన విభాగం కార్యవర్గ సభ్యులు తాళ్ల అఖిలేష్ గౌడ్, అధ్వర్యంలో చంద్రగిరి, సందీప్ కుమార్ ముదిరాజ్, ఎస్కే జావిద్, గొడుగు భాస్కర్, మాన్ కార్ సంజు, సునీల్, యమినేని సురేందర్ గౌడ్, రామ్ గౌడ్, వంగపల్లి శ్రీనివాస్, బర్తాకి సింహాద్రి, తప్ప సాయి కిరణ్, నోసు ప్రేమ్ రాజ్, బర్తాకి శరత్ కుమార్, బండి నవీన్ కుమార్ తదితరులు వైయస్సార్ టిపి పార్టీ ని వీడి నియోజకవర్గాన్ని ప్రగతి బాటలో నడిపే భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# వసతి గృహాల్లో కనీస వసతులు కరవు : ఏబీవీపీ



సంగారెడ్డి :విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరు చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు ప్రవీణ్రెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా సమ్మేళనం సందర్భంగా ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనకు అలుపెరగని ఉద్యమం చేసిన చరిత్ర ఏబీవీపీకి ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు చదువు హామీ నీటి మూటగానే మిగిలిందని ఆరోపిం చారు. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడు లేరన్నారు. దళితులకు, మహిళలకు, యువతులకు రక్షణ లేదని విమర్శించారు. అంతకుముందు ఓ ఫంక్షన్ హాల్లో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్వాగత సమితి అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది హరీశ్కుమార్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్రావు దేశ్పాండే, కళింగ కృష్ణకుమార్, జిల్లా వ్యవస్థ ప్రముఖ్ అనిల్రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూజ, ప్రాంత సహ సంఘటన కార్యదర్శి లవన్, ఎస్ఎఫ్టీ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, విభాగ్ కన్వీనర్ శ్రీనివాస్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆకాశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాథ గురుకులాల సాధనకు గజ్వేల్ నుంచే ఉద్యమం: మంద కృష్ణ



గజ్వేల్ అనాథ పిల్లల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసి ఆదుకుం టామని హామీనిచ్చి మాట తప్పిన తెలంగాణ ప్రభుత్వంపై సీఎం నియోజకవర్గ గజ్వేల్ నుంచే ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ స్పష్టం చేశారు. ఆయన కార్యకర్తలతో కలిసి గజ్వేల్ ప్రెస్క్లబ్లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మొదటి గురుకులాన్ని యాదగిరిగుట్టలో ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనాథ పిల్లలకు అన్నితానై ఆదుకుంటామని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రివర్గ ఉప సంఘం తరపున మాట ఇచ్చిన మంత్రి కేటీఆర్ ఇద్దరూ ఏడు సంవత్సరాలు దాటిపోతున్నా హామీలు నిలుపుకోలేదన్నారు. అనాథ చిన్నారులు రాష్ట్రంలో సమారు 10 లక్షల మంది ఉన్నారన్నారు. ఈనెల 15న అనాథలతో కలసి గజ్వేల్లో దీక్ష చేపడుతామన్నారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్ఛార్జి యాదగిరి, జిల్లా ఇన్ఛార్జి శ్రీనివాస్, కో-కన్వీనర్ ముంద్రాతి కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల తాకిడికి కూలిన వంతెన



మిరుదొడ్డి, దుబ్బాక: కూడవెల్లి వాగులోని గోదావరి నీటి ఉద్ధృతికి అక్బర్పేట- భూంపల్లి మండల కేంద్రం శివారులో దశాబ్దాల క్రితం నిర్మించిన లోతట్టు వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. వంతెన కూలిపోయిన సమయంలో వాహనదారుల రాకపోకలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. కొండపోచమ్మ సాగర్ కాలువ ద్వారా గోదావరి జలాలను కొడకండ్ల వద్ద ఇటీవల ఎంపీ విడుదల చేశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా వంతెనపై నుంచి అక్బర్పేట, భూంపల్లి, బేగంపేట, ఖాజీపూర్, కూడవెల్లి, పోతారెడ్డిపేట, నగరం, తాళ్లపల్లి, చిన్ననిజాంపేట, రామేశ్వరంపల్లి గ్రామాల ప్రజలకు నీటి సరఫరా చేసేందుకు పైపులైను నిర్మాణం ధ్వంసమైంది. శుద్ధమైన తాగునీరు గంటల పాటు వృథా అయ్యాయి. సంబంధిత అధికారులను వివరణ కోరగా ఆయా గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. ప్రజలు నీటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మరమ్మతు చేయ డానికి సమయం పడుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి నివారణకు ప్రజాప్రతినిధుల సహకారంతో ట్యాంకర్ల సాయంతో సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు.

# అనుమతి లేని వెంచర్లపై అధికారుల కన్నెర్ర

మహబూబాబాద్,: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్లపై పురపాలక సంఘం పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. 'అక్రమ వెంచర్లు.. కొనుగోలుదారులకు అవస్థలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మరిపెడ రోడ్లోని ఈవీఎం గోదాం, రజాలిపేట రోడ్లో కంబాలచెరువు, తొర్రూరు రోడ్లో సబ్రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన వెంచర్లలో నిర్మించిన అంతర్గత రహదారులను యంత్రాలతో ధ్వంసం చేశారు. ఆ ప్రాంతాల్లో బోర్డులను ప్రదర్శించారు.

పట్టణ ప్రణాళికా విభాగం అధికారి నవీన్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా వెంచర్లు చేసిన స్థిరాస్తి వ్యాపారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు. నిబంధనలకు అతిక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామన్నారు. లే-అవుట్ అనుమతి దరఖాస్తు చేసుకుంటే అన్ని దరఖాస్తులను పరిశీలించి నిర్దేశించిన సమయంలో అనుమతులు ఇస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన వివరించారు. సూపర్వైజర్ ప్రవీణ్బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా రెడ్డి కి ఐక్యవేదిక మద్దతు లేదు

- పక్క తాలూకా నుండి ఒక బ్రోకర్ ను తీసుకొచ్చి ఇక్కడ మాట్లాడిస్తావు....?
- ప్రజల మన్నన పొందిన ఐక్యవేదికను అవమానిస్తావా...?
- కాంగ్రెస్ పార్టీ నీ దగ్గరకి రాలేదు. నీవే కాంగ్రెస్ లోకి వచ్చావని గమనించు..
- నీ దగ్గర ఉన్న ఏ వ్యక్తి అయినా, నీ దగ్గర ప్యాకేజీలు తీసుకోకుండ వచ్చారని వెంకటేశ్వర టెంపుల్ ఎక్కి వారి పిల్లలను పెట్టుకొని ప్రమాణం చేయించు
- నీ నామినేషన్ కు వచ్చిన జనాలకు డబ్బులు ఇవ్వకుండా తిప్పించుకుంటున్నావు నిజం కాదా
- నా దగ్గర డబ్బు ఉంది గెలుస్తా అని వచ్చావు
- అఖిలపక్ష ఐక్యవేదిక సీనియర్ నాయకులు సతీష్ యాదవ్



వనపర్తి టౌన్, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): వనపర్తి కేంద్రంలోని అఖిలపక్ష ఐక్యవేదిక సీనియర్ నాయకులు సతీష్ యాదవ్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ, మెగా రెడ్డి కి ఐక్యవేదిక మద్దతు లేదు. పక్క తాలూకా నుండి ఒక బ్రోకర్ ను తీసుకొచ్చి ఇక్కడ మాట్లాడిస్తావు. ప్రజల మన్నన పొందిన ఐక్యవేదికను అవమానిస్తావా, కాంగ్రెస్ పార్టీ నీ దగ్గరకి రాలేదు. నీవే కాంగ్రెస్ లోకి వచ్చావని గమనించు. నీ దగ్గర ఉన్న ఏ వ్యక్తి అయినా, నీ దగ్గర ప్యాకేజీలు తీసుకోకుండ వచ్చారని వెంకటేశ్వర టెంపుల్ ఎక్కి వారి పిల్లలను పెట్టుకొని ప్రమాణం చేయించు, నీ దగ్గర డబ్బు ఉంది గెలుస్తా అని వచ్చావు. మేఘారెడ్డి నీ వైఖరితో చాలామంది కాంగ్రెస్ వీడడానికి సిద్ధమవుతున్నారు. త్వరలో పెద్ద ఎత్తున రాజీనామాలు చేయడానికి చాలా మంది సిద్ధమవుతున్నారు, మేము మూడు సంవత్సరాలుగా పెద్దమనిషికి వ్యతిరేకంగా పోరాడితే, మూడు నెలల ముందు వచ్చి దాన్ని అనువుగా చేసుకొని రేటు పెడితే నీకు టికెట్ వచ్చింది గమనించు మేఘారెడ్డి అని, కాంగ్రెస్ పార్టీ మీ దగ్గరకి రాలేదు నీవే కాంగ్రెస్ లోకి వచ్చావని గమనించు, సీనియర్ కార్యకర్తలను విస్మరిస్తే 40 ఏళ్ల ఇండస్ట్రీ ఉన్నవారిని కార్యకర్తలు పక్కన పెట్టారు. నీవు ఇప్పుడు వచ్చి మిగతా వారిని అవమానించడం దేనికి నిదర్శనం. గత కొద్ది కాలంగా నీ నుండి ఇబ్బంది పడుతున్న కార్యకర్తలు, నాయకులు మీ కింద ఏమి పని చేయలేదు. గుర్తుంచుకో. ప్రజలలో లేని నాయకులను వెంటపెట్టుకుని, ప్రజలు తిరస్కరించి నాలుగు సంవత్సరాలుగా మూలకు పడ్డ నాయకులు నీ దగ్గర డబ్బు ఉందని బయటకు వచ్చి మేము వనపర్తి ఉద్ధరించామని చెప్పుకుంటూ ఊరేగుతున్నారు. నీ దగ్గర ఉన్న ఏ వ్యక్తి అయినా, నీ దగ్గర ప్యాకేజీలు తీసుకోకుండ వచ్చారని వెంకటేశ్వర టెంపుల్ ఎక్కి వారి పిల్లలను పెట్టుకొని ప్రమాణం చేయించు. మరి నాలుగు సంవత్సరాలు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎక్కడ తొంగి ఉన్నారు. పది పైసలకు పనికిరాని చిల్లర నాయులను ముందు పెట్టుకుని నిత్యం ప్రజల్లో ఉండే నాయకులను విస్మరిస్తావా. నీవు ఇప్పుడు విస్మరించిన నాయకులు ప్రజల్లోనే ఉన్నారు ప్రజలతో శభాష్ అనిపించుకున్నారు. కానీ పనికిరాని వారిని విశ్వసించిన నీవు కొద్ది కాలంలోనే దూరం చేసుకుంటున్నావు. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, ప్రజలు నీవు ఇబ్బంది పెడుతున్నావు మెఘారెడ్డి. ఇదెక్కడి రాజకీయం అని నీవు మీటింగ్ పెట్టి అందరి నాయకులకు పిలిపించి పెద్ద ఎత్తున నామినేషన్కు ప్రజల తరలించాలని డబ్బులు ఇస్తానని చెప్పి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చిన తర్వాత కొందరి అనుకులంగా ఉన్న వారికి డబ్బులు ఇచ్చి మిగతా వారిని తిప్పడం మంచిది కాదు. గుంపు మేస్త్రి కింద ఉన్న మేస్త్రీలను నిలబెట్టుకుని డబ్బులు ఇవ్వకుండా సతాయించినట్లు బీసీలకు మైనార్టీ యువకులను మీ ఆఫీస్ ముందు నిలబెట్టుకొని సతాయిస్తున్నావు కదా. ప్రజలు అన్ని పనులు విడిచి పెట్టుకొని నీ మీటింగు వస్తే వారిని సతాయిస్తున్నావ్. ఇవన్నీ గమనించిన మేము ఈ సందర్భంగా స్పందించవలసి వస్తుంది. దీనిపై అనవసరమైన కామెంట్లు చేసినట్లయితే నిజ నిజాలతో ముందుకు వస్తా. నీ కంటే చిన్నా రెడ్డి బెస్ట్ అంటున్న ప్రజలు. కొద్దిగా తెలుసుకో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తల గురించి ఆలోచించాలి అని సతీష్ యాదవ్ పేర్కొన్నారు.

# ప్రజాకవి కాళోజీ ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలి



రామన్నపేట, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు 21 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడుతూ కాళోజి తన యాస, భాషతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారని, సాహిత్యాన్ని, రాజకీయాలను, సంఘ సంస్కరణలను ఉమ్మడిగా మేళవించి సమసమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని ధారపోశారని పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అని, ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక, అన్యాయాన్ని ఎదిరించే వాడు నాకు ఆరాధ్యుడు, అని తన కలంతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన గొప్పకవి అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్, వేముల చంద్రయ్య, మర్రి బాల నరసింహ, మాంద్ర శివశంకర్, నడిగోటి లింగయ్య, చిర్రబోయిన పర్వతాలు, గుండాల సత్యనారాయణ, మహాలక్ష్మి, అక్షిత, లక్కీ, శివరాం, నాని, తదితరులు పాల్గొన్నారు.

# హామీలన్నీ ఏమయ్యాయి

- తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఇందిరమ్మ రాజ్యం కోసం హస్తం గుర్తుకు ఓటెయ్యాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి

యాచారం, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): అభివృద్ధి అనే గ్యారెంటీతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని, తెలంగాణలో వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమే అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పల్లె పల్లె కు రంగన్న కార్యక్రమం ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తక్కలపల్లి, కొత్తపల్లి, మాల్, మంథన్గౌరెల్లి, కెసి తండ, నల్లవెల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మాల్ చౌరస్తా లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగా రెడ్డి మట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం, సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా పాలన జరుగుతుందంటూ మండిపడ్డారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలిచ్చి మోసం చేశారని విమర్శించారు. అందరికీ ఉద్యోగాలిస్తామని కేసీఆర్ మోసం చేసి పాలన చేస్తున్నారంటూ పేర్కొన్నారు. 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఆర్థిక సహాయం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం, కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి ప్రతి ఏటా 15 వేల రూపాయల ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సహాయం, వరి పంటకు 500 రూపాయల బోనస్, గృహ జ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఐదు లక్షల ఆర్థిక సాయం ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇంటి నిర్మాణం, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు, చేయూత పథకం కింద అర్హులైన వారికి నెలకు 4000 రూపాయల పింఛను, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు వివరించారు. కేసిఆర్ మంత్రివర్గంలోని మంత్రు లకు తోడు ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ దోచుకునే మార్గాన్ని ఎంచుకున్నారని మండిపడ్డారు. ఉద్యోగాలు,ఉపాధి అంటూ ఉపన్యాసాలు చేస్తున్న ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎంత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల వరకు అప్రమత్తంగా ఉండాలని, అధికార పార్టీ నాయకులు భౌతిక దాడులకు దిగడం, అధికారాన్ని వినియోగించి ఇబ్బందులకు గురిచేయడం చేస్తుంటారని అన్నింటినీ ఎదురించి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. బీఆర్ఎస్ హామీలన్నీ గాల్లో కలిసి పోయినయ్ అని తెలంగాణ ప్రజల జీవితాల్లో చీకట్లు అలుముకున్నయ్ అనిస అన్నారు. పదేండ్ల అహంకారం పోవాలంటే, పదేండ్ల అవినీతిని తరమాలంటే మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి, ఇందిరమ్మ రాజ్యం రావాలి అంటే హస్తం గుర్తుకే ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో




యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజి ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు చిన్నోళ్ల మల్లేష్, సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ గెనమోని మాధవి గోపాల్, టౌన్ అధ్యక్షులు గిరి గాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గుడుగుంట్ల రమేష్, మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజాంగిర్, వార్డు సభ్యుడు దేరంగుల కృష్ణ,నాయకులు లిక్కి రాజిరెడ్డి, మాస బాల్‌రాజ్, గడల సాయికుమార్, బట్టు శ్రీను, గుండ్రంపల్లి మురళీ, ఎమ్ఆర్ఆర్ యూత్ అధ్యక్షులు పొలమోని రామలింగం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి సిపిఐ మద్దతు



రాజాపేట నవంబర్ 13(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సోమవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య కి పూర్తి మద్దతు తెలుపుతూ మండలంలోని కమ్యూనిస్టు గ్రామ కార్యదర్శులు పూర్తిస్థాయిలో గెలుపు కొరకు పని చేయాల్సిందిగా మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండవుల బస్వరాజ్, గోల్కొండ బిక్షపతి, మేడిశెట్టి సురేష్, ఐరన్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిదానపల్లి లో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం


రామన్నపేట, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని నిధాన్ పల్లి గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శేఖర్ గౌడ్, గ్రామ సర్పంచ్ గుత్తా నర్సింహ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రధాన కూడళ్ళ వద్ద, ఇంటింటి తిరుగుతూ ప్రచారం చేస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వల్ల ఉపయోగాలను వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వేముల వీరేశం హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందడి ఉదయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ బుచ్చిబాబు, వార్డు సభ్యులు కొండ మల్లేశం, తోటకూరి అయిలయ్య, చల్ల బిక్షం, భీమనబోయిన చంద్రయ్య, కొండ శేఖర్, వర్కల రవి, కడారి నరసింహ,



నారపాక మల్లయ్య, కొడతాం నరేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వంగల శ్రీను, కొడతాం మలేశం, అగు లింగస్వామి, కొండ మహేశ్, రాచకొండ యాదగిరి, పబ్బతి చింటూ, కడారి రాజశేఖర్, బోడ్డుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆత్మహత్య

- అధికారుల వేదింపులు తట్టుకోలేక నే చట
- పోయినట్టు సూసైడ్ నోట్
- మృతుడి ఖమ్మం జిల్లా వాసిగా గుర్తింపు




ఖమ్మం జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): పై అధికారుల వేదింపులు తట్టుకోలేక ఓ బ్యాంక్ మేనేజర్ ఆత్మహత్య చేసుకుని మరణించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా, కోదాడ లో గల యూనియన్ బ్యాంక్ లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ అశోక్ (37) సోమవారం పై అధికారుల వేదింపులు తట్టుకోలేక తాను చనిపోతున్నట్టు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుని చనిపోయారు.



మృతుడుది ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం, భాగ్యనగర్ తండా కి చేసిన అశోక్ కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఖమ్మం రూరల్ మండలం, పల్లేగూడం గ్రామ సమీపంలో గల సాగర్ కెనాల్ గేట్లు ప్రాంతంలో నీళ్లలో దూకి చనిపోయినట్లు, వారి తోటి ఉద్యోగులకి సమాచారం అందించి ఆత్మహత్య చేసుకున్నట్టు సమాచారం, స్థానిక పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం పంచనామా చేసి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సర్వేయర్లు లేక.. భూకొలతలు పూర్తికాక

# పేరుకుపోతున్న దరఖాస్తులు..

జిల్లాలో భూములు సర్వే కోసం అన్నదాతలు ఏళ్లుగా అవస్థలు పడుతున్నారు. కాళ్లరిగేలా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. భూ వివాదం పరిష్కారం కావడం లేదు. అధికారులు అర్జీలు తీసుకోవడానికే పరిమితమవుతున్నారు. వేధిస్తున్న సర్వేయర్ల కొరత.. సమస్యను నానాటికీ పెంచుతోంది. దళితబస్తీలో ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో సమస్యలు అధికంగా ఉన్నాయి. గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములతోపాటు అసైన్డ్ భూముల్లోనూ ఈ సమస్య అధికంగా ఉంది. జిల్లా వ్యాప్తంగా 18 మండలాలకు గాను 467 పంచాయతీల్లో 508 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇందులో దాదాపు 5.5 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. దళితబస్తీ పథకంలో జిల్లా వ్యాప్తంగా 7,400 ఎకరాల భూమిని అర్హులకు పంపిణీ చేశారు. తలమడుగు, తాంసి, జైనథ్, ఆదిలాబాద్, భీంపూర్ మండలాల్లోని ఈ పథక భూముల్లో సమస్య అధికంగా ఉంది. భూముల ధరలు ఆకాశాన్నంటుండటంతో ఊరూరా భూ వివాదాలు పెరిగాయి. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే లబ్ధిదారుల్లో ఈ సమస్యల దరఖాస్తులు అధికంగా ఉంటున్నాయి. వీటి పరిష్కారానికి సర్వేయర్లు సరిపడా లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. జిల్లా వ్యాప్తంగా 20 మంది సర్వేయర్లు ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మందితో



నెట్టుకొస్తున్నారు. చాలా మండలాల్లో భూ సమస్యలు పరిష్కారం కావడంలేదు. ప్రతి మండలం నుంచి దాదాపు 50 నుంచి 60 దరఖాస్తులు రహదారులు, భూ కబ్జాలు తదితరాలు ఉంటున్నాయి.

తాంసి మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన ఓ రైతు తనకు సంబంధించి సాగు భూమిలో కొన్ని గుంటలను.. పక్క పొలానికి చెందిన వ్యక్తి కబ్జా చేశాడని ఆరోపించారు. బాధితుడు తన భూమి పూర్తిస్థాయిలో సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు దరఖాస్తు ఇచ్చారు.

# ఇష్టారాజ్యం.. తనిఖీలు పూజ్యం

## నిబంధనలు పాటించని మందుల దుకాణాల యాజమాన్యం

నిర్మల్: ఔషధ నియంత్రణ అధికారులెవరు, ఎక్కడుంటారు.. ఫిర్యాదు చేయాలంటే ఎలా అనే విషయంలో స్థానికులకు తగిన సమాచారం అందుబాటులో ఉండటం లేదు. ఉన్నతాధికారులు ఆదేశిస్తే తప్ప మందుల దుకాణాల తనిఖీలు జరిగిన ఘటనలు మచ్చుకైనా కనిపించకపోవడం దీనికి నిదర్శనంగా మారింది. కొందరు మెడికల్ దుకాణాల నిర్వాహకులు నిబంధనలు విస్మరిస్తున్నారు. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా కొన్ని రకాల మందులు విక్రయించడం నిషిద్ధం. కానీ, కొన్నిచోట్ల దీన్ని పాటించడం లేదు. ఎవరు, ఎలాంటి మందులు కావాలని అడిగినా ఇచ్చేస్తున్నారు. వైద్యుడు రాసిచ్చినవి కాకుండా తమకు అనుకూలంగా ఉన్నవాటిని (లాభం ఎక్కువ వస్తుందన్న ఆశతో) విక్రయిస్తున్నారనే విమర్శలూ లేకపోలేదు. ఫార్ములా ఒకటే అంటూ కొనుగోలుదారులకు నచ్చజెప్తున్నారు. దీనివల్ల కొన్ని సందర్భాల్లో రోగి ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. విక్రయించిన మందులకు తగిన రసీదులు ఇవ్వాలి. కానీ, చాలాచోట్ల ఇవ్వడం లేదు. దీంతో వారడగినంత చెల్లించాల్సి వస్తోంది. కావాల్సినన్ని మందుబిళ్లలు ఇవ్వకుండా మొత్తం స్ట్రిప్ తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. వైద్యుల సూచనల మేరకు రోగికి ఇది అనవసరమే అయినా తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా ఆర్థికంగా అదనపు భారం పడుతోంది.

# పశుగ్రాసం కొరత - విత్తనాల సబ్సిడీకి స్వస్తి



ఇచ్ఛాపురం:మూగజీవాలకు పశుగ్రాసం కొరత వెంటాడుతోంది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పశుగ్రాసం కొరత ఏర్పడుతుందన్న ముందుచూపుతో.. గత టీడీపీ ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాల పెంపకానికి చేయూతనిచ్చింది. వ్యవసాయ, పశుసంవర్ధకశాఖలు కలిసి మేలైన బహువార్షికం, ఏక వార్షికం గడ్డి విత్తనాలను సబ్సిడీపై అందించి క్షేత్రాల పెంపకానికి తోడ్పాటునిచ్చాయి. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం వాటికి స్వస్తి పలికింది. ఫలితంగా పాడి రైతులకు పశుపోషణ భారంగా మారింది. యాంత్రీకరణ అన్నదాతలకు లాభదాయకంగా ఉన్నా, పాడి పరిశ్రమపై ప్రభావం పడుతోంది. గతంలో వరి పంటను కూలీలు కోసేవారు. వరి గడ్డి లభించేది. ప్రస్తుతం అధిక శాతం యంత్రాలు వాడుతుండడంతో గడ్డి దొరకడం లేదు. వైసీపీ ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాల పెంపకానికి ప్రోత్సాహం ఇవ్వడం లేదు. దీంతో పశుగ్రాసం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డిమాండ్ పెరిగి అధిక ధరలకు సుదూర ప్రాంతాల నుంచి పశుగ్రాసాన్ని కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని పాడిరైతులు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో చాలా మండలాల్లో పాడిపశువులు పెంచుతూ.. అత్యధిక మంది జీవనం సాగిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ గణాంకాల ప్రకారం 2.20 లక్షల పాడి పశువులు, 25 వేల వరకు గేదెలు ఉన్నాయి. సుమారు 1.85 లక్షల హెక్టార్లలో వరి పంట సాగు చేస్తున్నారు. కూలీల కొరతతో అధిక శాతం రైతులు యంత్రాలతో వరి కోతలు పూర్తి చేశారు. కొంతమంది తమ పాడి పశువుల పోషణకు కూలీలతో కోతలు కోయించారు. యంత్రాల వినియోగంతో పశువుల సంఖ్యకు సరిపడా గడ్డి దొరకడం లేదు. ఒక్కో పశువుకు రోజుకు నాలుగు నుంచి ఆరు కిలోల గడ్డి అవసరమవుతుందని పోషకులు చెబుతున్నారు. ట్రాక్టరు లోడు వరి గడ్డి సుమారు రూ.10 వేలు పలుకుతోంది. ఫలితంగా పశుపోషణ పాడి రైతులకు భారంగా మారింది. ప్రభుత్వం స్పందించి పశుగ్రాస క్షేత్రాల పెంపకాలకు ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు. పశుగ్రాసం కొరతతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాం. దాణా ధరలు అధికమయ్యాయి. పాడి పశువుల పోషణి గిట్టుబాటు కావడం లేదు. ప్రభుత్వం గతంలో మాదిరి రాయితీపై విత్తనాలు అందించి క్షేత్రాల సాగుకు చేయూత ఇవ్వాలి. గతంలో పశుగ్రాస క్షేత్రాలు సాగును అమలు చేశాం. ప్రస్తుతం రైతుభరోసా కేంద్రాల ద్వారా పాడి రైతులకు రాయితీపై గడ్డి విత్తనాలు అందజేస్తున్నాం. వారి సొంత స్థలంలో విత్తనాలు వేసి పెంచుకోవచ్చు. రాయితీపై సమీకృత దాణా సరఫరా చేస్తున్నాం.

# మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్



మచిలీపట్నం: మహిళా సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోజూ అనీమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. జేసీ అపరాజితసింగ్, ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. చల్లపల్లి మండల పరిషత్‌కు చెందిన రాజీవ్‌గాంధీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 18 దుకాణాలకు 2011 నుంచి వేలం నిర్వహించడం లేదని విచారించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. పోర్టుకు అనుసంధాన రహదారుల కోసం భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని మార్కెట్ విలువ ప్రకారం ఎకరాకు రూ.1.50 కోట్లు నష్టపరిహారం చెల్లిస్తే భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పోతేపల్లికి చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. ఆధార్ కేంద్రం ప్రారంభం: ఆధార్ నవీకరణ సేవల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కేంద్రం ద్వారా అందించే సేవలపై సిబ్బందిని ఆరా తీశారు. జాతీయ రహదారి పనులు సమన్వయంతో చేపట్టాలి: జాతీయ రహదారులకు సంబంధించిన పనులను సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం విజయవాడ తూర్పు, పశ్చిమ బైపాస్ రహదారిపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. జాతీయ రహదారి -16కు సంబంధించి గన్నవరం నియోజకవర్గ పరిధిలోని పొట్టిపాడు నుంచి ఉయ్యూరు మీదగా గుంటూరు వైపు వెళ్లే పనులను ఆయా శాఖల అధికారులు చర్చించి చేపట్టాలన్నారు. జేసీ అపరాజితసింగ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. జగనన్న లేఔట్‌ల్లో గృహ నిర్మాణాల లక్ష్యం పూర్తి చేసే విషయంలో అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో జేసీ అపరాజితసింగ్‌తో కలిసి గృహనిర్మాణాల పురోగతి, ఇతర సమస్యలపై మండలాల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# మాదకద్రవ్యాల నివారణకు పటిష్ట ప్రణాళిక



శ్రీకాకుళం అర్బన్: మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల విక్రయాలపై నిఘా పెంచాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. జాతీయ బాలల హక్కుల కమిషన్, మాదకద్రవ్యాల నిరోధక శాఖలు సంయుక్తంగా రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలని, ఇందుకోసం పటిష్ట ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. మత్తు కలిగించే పదార్థాలను విక్రయించే షాపులపై నిఘా పెట్టాలన్నారు. మద్యం షాపుల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మందుల షాపులు, ఇతర ట్రేడర్స్‌తో సమావేశాలు నిర్వహించి, చట్టంలోని అంశాలను వివరించాలని చెప్పారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం, పొగాకు, గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ విద్యాసంస్థల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఐసిడిఎస్ పీడీ అనంతలక్ష్మి, ఎఎస్‌పి టి.పి విఠలేశ్వరరావు, జాయింట్ యాక్షన్ ప్లాన్ నోడల్ ఆఫీసర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.వి రమణమూర్తి, డిఎంహెచ్ఒ మీనాక్షి, ఔషధ నియంత్రణశాఖ, జిల్లా బాలల సంరక్షణాధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'యువగళం'తో వైసిపి నాయకుల్లో అలజడి



పలాస: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్రతో వైసిపి నాయకుల్లో అలజడి మొదలైందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ 100 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగావిలేకరులతో ఆమె మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర వల్ల రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాధరణ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కి ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయన్నారు. ఆ భయంతోనే జగన్ కొందరు అధికారులు, పోలీసులతో పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తు న్నారని విమర్శించారు. పాదయాత్ర బంగారు పాళ్యం చేరుకోగానే విద్యుత్ నిలిపివేశారని, అన్ని అనుమతులు ఉన్నా మూడు వాహనాలను సీజ్ చేసి బహిరంగ సభ జరగకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. తిరిగి లోకేష్ సహా టిడిపి నాయకులపై కేసులు పెట్టడం దారుణమని అన్నారు. జగన్ పాదయాత్రను అధికారంలో ఉన్న టిడిపి అడ్డుకోలేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న జగన్ లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం ఇటువంటి నీచ రాజకీయాలు ఎక్కడా చూడలేదనిమండి పడ్డారు. జగన్ ఎన్ని అడ్డంకులు సష్టించినా సరే లోకేశ్ పాదయాత్రను విజయవం తం కావడం ఖాయమన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, నాగరాజు, ఎస్.నవీన్, కొవ్వూరు సురేష్, జోగమల్లి, శంకర్, ఆత్మారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు టెండర్లు వెంటనే ప్రారంభించాలి



ఎటపాక:రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు తునికాకు టెండర్లను వెంటనే ప్రారంభించాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కాక అర్జున్ దొర డిమాండ్ చేశారు. గిరిజన సంఘం కార్యాలయంలో బుద్దుల భద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ దొర మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగాక రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు బీడీ ఆకు సేకరణను పూర్తిగా మర్చిపోయారని, ఆదివాసీల ఉపాధిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఆదివాసీలకు తునికాకు సేకరణ ద్వారా రావాల్సిన ఆదాయం, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో దక్కకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2012 నుండి 2022 వరకు తునికాకు సేకరణ బోనస్ చెల్లించకుండా సేకరణదారుల శ్రమని ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పెండింగ్లో ఉన్న బోనస్‌లను జాప్యం చేయకుండా వెంటనే సేకరణదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలైన ఒడిశా, చత్తీస్‌ఘడ్‌లో కట్టకు రూ.4 నుండి రూ.5 ఇస్తుంటే, ఎపి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 కూడా చెల్లించడం లేదని పేర్కొన్నారు. బోనస్ పేరుతో పచ్చికట్టకు సరైన ధర చెల్లించడం లేదని, బోనస్ కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చింతూరు డివిజన్లో నాణ్యమైన తునికాకు లభ్యమవుతుందని, కావున బోనస్ లేకుండా ఒకేసారి పచ్చి కట్టకు రూ.5 చొప్పున చెల్లించాలని, తక్షణమే టెండర్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు సవలం రాము, నక్కా సూరిబాబు, పొడియం దశరథ్, లక్ష్మీనారాయణ, రమాదేవి, కమల, రాములమ్మ, రత్తమ్మ, చిట్టెమ్మ, అంజి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆశా'లను కార్మికులుగా గుర్తించాలి



శ్రీకాకుళం ప్రతినిధి: ఆశావర్కర్లను కార్మికులుగా గుర్తించాలని ఎపి ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పోశమ్మ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ జిల్లా 5వ మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్కీమ్‌ల పేరుతో ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులను తీవ్ర శ్రమదోపిడీ చేస్తోందని విమర్శించారు. ఆశావర్కర్లకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఎన్‌హెచ్ఎం (జాతీయ ఆరోగ్య మిషన్)కు కోత విధించడం అన్యాయమన్నారు. వేతనాలు అం`కొరగా చెల్లిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై అధిక పనిభారం మోపుతున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ఆశాలు తీవ్ర పని ఒత్తిడి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలను సచివాలయాలకు అనుసంధానం చేసి అందించాల్సిన సేవల పరిమితిని పెంచడంతో తీవ్ర వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారని చెప్పారు. ఆశాలకు నిర్ధిష్ట పని గంటలంటూ ఏమీ లేవని, రాత్రీ పగలనక పనిచేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 60 ఏళ్లు నిండిన ఆశాలను రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ పేరుతో ఇంటికి పంపేస్తోందన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం లేదని విమర్శించారు. ఆశా వర్కర్లను ఉద్యోగులుగా పరిగణించి వారిని అన్నిరకాల సంక్షేమ పథకాలకు అనర్హులను చేయడం సరికాదన్నారు. ఆశాలపై ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం పనిభారం పెంచుతుంటే, మరోవైపు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వేధింపులకు పాల్పడుతున్నారని చెప్పారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించకపోతే దేశ సంపదంతా అదానీ, అంబానీలపరం అవుతుందని చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్మికులను ఆధునిక నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి వారిని బానిసలుగా మార్చాలని చూస్తోందని విమర్శించారు. జిఎస్‌టి భారాలు సామాన్యుల పైనే ఎక్కువ పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు, సామాన్యులపై భారాలు అనే విధంగా కేంద్ర బిజెపి పాలన ఉందని విమర్శించారు. మోడీ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు సంఘటితం కావాలన్నారు. అంతకుముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమణి జెండాను ఆవిష్కరించారు.

# పథకాలను వినియోగించుకోవాలి



చీరాల: రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకొని జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతరం వార్డులో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ కమిషనర్ ఐసయ్య, 9వ వార్డు కౌన్సిలర్ మల్లెల లలిత, మల్లెల రాజశేఖర్, వార్డు నాయ గొర్రెముచ్చు సోనీ, డేటా విజరు, డేటా రవి, డేటా జోసఫ్, గొర్రెముచ్చు విజరు, జోతుల అశోక్, కాగితాల ఉదరు, మల్లెల రత్న రాజు, కౌన్సిలర్లు స్వాతి, చుక్కా నాగలక్ష్మి, మించాలా సాంబశివరావు, కలవకూరి యానదిరావు, చీమకుర్తి బలకృష్ణ, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, ఎబినేజర్, తోకల అనిల్, కోలా శివ, మహిమూద్, సల్లూరి అనిల్, కట్ట చంద్ర, మల్లీ రామకృష్ణ, కాగితాల ప్రకాష్, డొక్కా ప్రవీణ్, వాసిమల్ల బ్రదర్స్, యాతం క్రాంతి, యాతం మేరీ బాబు, గోలి గంగాధర్, జంగా ప్రేమ్ కుమార్, తేళ్ల రాంబాబు, షేక్ మస్తాన్, గడ్డం శ్రీను, చావలి వాసు, కట్ట గంగయ్య, జమ్మి ప్రసాద్ రెడ్డి, పులి హరికృష్ణ, పసుపులేటి కోటయ్య, కత్తుల దుర్గారావు, పలువురు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి



శ్రీకాకుళం:జిల్లావ్యాప్తంగా ధాన్యం నిల్వలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, భవిరి కృష్ణమూర్తి, పొందూరు చంద్రరావు అన్నారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ వినతులను స్వీకరించారు.లక్ష్యాలు పూర్తయ్యాయని చెప్తూ రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయడం లేదని నాయకులు ఫిర్యాదు చేశారు. పెసర, మినుము పంటలు ఉన్నందున చాలామంది నూర్పులు పూర్తి కాలేదన్నారు. ఒడిశా ధాన్యంతో లక్ష్యాలు పూర్తి చేశారని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ పూర్తయిందని మిల్లర్లు ధాన్యం తీసుకోకపోవడంతో పొలంలో ఉన్న ధాన్యాన్ని అడవి పందులు తినేస్తున్నాయని, కొన్నిచోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు గడువు పెట్టకుండా ధాన్యం కొనుగోలు సమయం పెంచాలని, ఏ మండలంలోని ధాన్యాన్ని ఆ మండలంలోని మిల్లుకి పంపాలని కోరారు. జెసి నవీన్ స్పందిస్తూ సమస్య ఉన్న చోట లక్ష్యాన్ని పెంచుతామని హామీనిచ్చారు.రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉపాధి కూలీల కుటుంబాలకు రూ.25లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం డిమాండ్ చేశారు. ఆమదాలవలస రూరల్ మండలం మండాదిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంబటి సత్తెమ్మ, అమలాపురం గౌరమ్మ, మురువందల పాపమ్మ, కురమా లక్ష్మి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని అన్నారు. వీరి కుటుంబాలకు మానవతా దృక్పథంతో రూ.7.5 లక్షల మేర పరిహారం చెల్లించేందుకు వీలుందని డ్వామా పీడీ కలెక్టర్‌కు వివరించారు.జిల్లాలో ఎస్‌టి ధ్రువీకరణ పత్రాల మంజూరుపై కమిషన్ నడుస్తుండగా కవిటి తహశీల్దార్ ఎస్‌టి ధ్రువపత్రం మంజూరు చేయడాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి ఆక్షేపించారు. కలెక్టర్‌కు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సవర కుమార్, చుక్కరావు, జి.రమణమూర్తి, తదితరులు ఉన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంటకరావు, పాతపట్నం నియోజకవర్గంలోని రైతులు కోరారు. హిరమండలం మండలం ఎం.అవలంగి గ్రామానికి చెందిన బురగపు రాజేశ్వరి ఇల్లు కాలిపోవడంతో 10.40 సెంట్ల భూమి పట్టా కాలిపోయి ందని,నకలు ఇప్పించాలని కోరారు. సుభలై గ్రామానికి చెందిన ఎ.అప్ప న్న తన తండ్రి పేరున 13.5 సెంట్ల భూమి ఉందని, పాస్ పుస్తకం ఉందని, కొందరు స్థలం ఆక్రమించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 193 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్, జెడ్‌పి సిఇఒ వెంకటరామన్, నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జివి.చిట్టిరాజు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఎస్ఒ వెంకటరమణ, వ్యవసా యశాఖ జెడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# 'స్పందన'ను క్షేత్ర స్థాయిలో పరిశీలించండి: కలెక్టర్



బాపట్ల జిల్లా: జిల్లాలో స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే సంబంధిత అధికారులచే వెంటనే విచారణ చేపట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అర్థవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా గురువారం గ్రామాల్లో పర్యటించాలన్నారు. శనివారం గృహ నిర్మాణా లను లేఔట్స్ వారీగా కేటాయించిన అధికారులు జగనన్న లే ఔట్స్ పరిశీలించాలన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు ముఖ ఆధారిత హాజరు యాప్ ద్వారా నూరు శాతం వేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు కలెక్టర్ మునగ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివజ్యోతి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్‌రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్య శాఖ జెడి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పౌర సరఫరాల శాఖ డిఎం శ్రీలక్ష్మి, డిఎస్ఓ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ రేట్ల సవరణ ఇప్పట్లో లేనట్లే..!




వస్తు, సేవల పన్ను విధానంలో ఇప్పట్లో మార్పులు లేనట్లే! కొన్ని పన్ను రేట్లను విలీనం చేసి ఆ మేర వినియోగదారులపై భారం తగ్గిస్తారంటూ ఏడాదికి పైగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయంలో ఇప్పట్లో ఎలాంటి మార్పులూ ఉండబోవని తెలిసింది. ప్రస్తుత జీఎస్టీ పన్ను విధానంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి మార్పులూ చేసే అవకాశం లేదని రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. జీఎస్టీలో ప్రస్తుతం ఐదు రకాల పన్ను శ్లాబులు ఉన్నాయి. వివిధ రకాల వస్తువులు, సేవలపై 0-28 శాతం మధ్య పన్ను విధిస్తున్నారు. అయితే, ఇందులో కొన్ని శ్లాబులను విలీనం చేయాలని ప్రభుత్వం యోచిస్తోందంటూ 2021 నుంచీ వార్తలు వస్తున్నాయి. అధిక సంఖ్యలో శ్లాబులు ఉండడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. అయితే, ఇప్పటికిప్పుడు జీఎస్టీ పన్ను విధానంలో చిన్న చిన్న మార్పులు మినహాయిస్తే.. భారీ స్థాయిలో మార్పులకు అవకాశం లేదని మల్హోత్రా పేర్కొన్నారు. ప్రస్తుతం జీఎస్టీ విధానాన్ని స్థిరంగా ఉంచడంపై దృష్టి సారించామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో (2023-24) ఎలాంటి మార్పులూ ఉండబోవని చెప్పారు. తక్కువ సంఖ్యలో పన్ను శ్లాబులు ఉండాలని ప్రభుత్వం సైతం కోరుకుంటోందని, అది ఎప్పుడనేది మాత్రం చెప్పలేనన్నారు. జీఎస్టీతో పాటు కస్టమ్ డ్యూటీ పన్ను విధానాన్ని సులభతరం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్లలో 12 శాతం వృద్ధి నమోదు అయ్యే అవకాశం ఉందని నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. మరోవైపు పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్‌పై విధిస్తున్న విండ్‌ఫాల్ ట్యాక్స్ ద్వారా రూ.25వేల కోట్లు ఆర్జించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జీఎస్టీ కౌన్సిల్ ఈ నెల 18న దిల్లీలో భేటీ కానుంది.


## భూకంపం ధాటికి..
# రెండు ముక్కలైన ఎయిర్‌పోర్టు రన్‌వే



అంకారా: తుర్కియే సిరియా ల్లో ఘోర ప్రకృతి విపత్తు పెను నష్టాన్ని మిగిల్చింది. ఆగ్నేయ తుర్కియే, ఉత్తర సిరియాల్లో వరుసగా సంభవించిన శక్తిమంతమైన భూకంపాలు వేల మందిని పొట్టనబెట్టుకున్నాయి. భూకంప తీవ్రతకు అనేక భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. తుర్కియేలోని హతయ్ ప్రావిన్స్‌లో గల ఎయిర్‌పోర్టులో ఉన్న ఒకే ఒక్క రన్‌వే ప్రకంపనల ధాటికి రెండు ముక్కలై పూర్తిగా పని కిరాకుండా పోయింది. హతయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులోని రన్‌వే తీవ్రంగా ధ్వంసమైంది. భారీగా పగుళ్లు ఏర్పడి రన్‌వే రెండుగా చీలిపోయిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఈ ఎయిర్‌పోర్టులో విమాన రాకపోకలను నిలిపివేశారు. భూకంప తీవ్రతకు ఒక్క తుర్కియేలోనే 5600లకు పైగా భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ఘోర విపత్తు కారణంగా రెండు దేశాల్లో ఇప్పటివరకు 4500 మందికిపై మృత్యువాత పడగా.. దాదాపు 20వేల మంది గాయపడ్డారు. అయితే శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరగొచ్చని తెలుస్తోంది. రెండు దేశాల్లోనూ భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం అన్వేషణ సాగిస్తున్నారు. కొన్నిచోట్ల శిథిలాల అడుగు నుంచి ప్రజలు ఆర్తనాదాలు చేయడం వినిపిం చింది.

ఈ విపత్తు నుంచి బయటపడిన వారు బండరాళ్ల కింద చిక్కుకున్న తమ వారి కోసం రోదించడం యావత్ ప్రపంచాన్ని కలచివేస్తుంది. భూప్రళయంతో అతాలకుతలమైన తుర్కియే, సిరియాలకు ఆపన్నహస్తం అందించేందుకు భారత్ సహా పలు దేశాలు ముందుకొచ్చాయి. భారత్ నుంచి సహాయక సామగ్రితో కూడిన ఓ విమానం తుర్కియేకు బయల్దేరింది. ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, సహాయక బృందాలు, ఔషధాలు, డ్రిల్లింగ్‌యంత్రాలు, ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌ను పంపించినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది.

## అదానీకి యూపీ డిస్కమ్ షాక్..
# రూ.5,400 కోట్ల స్మార్ట్‌మీటర్ల బిడ్ రద్దు




లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థ మధ్యాంచల్ విద్యుత్ వితరన్ నిగమ్ అదానీ గ్రూప్‌నకు షాకిచ్చింది. 75 లక్షల స్మార్ట్ మీటర్ల అందించేందుకు ఉద్దేశించిన రూ.5,400 కోట్ల టెండర్ ప్రక్రియను రద్దు చేసింది. స్మార్ట్‌మీటర్ల కోసం అదానీ గ్రూప్ కనిష్ఠ మొత్తానికి బిడ్ దాఖలు చేసినప్పటికీ.. అనివార్య కారణాల వల్ల టెండర్‌ను రద్దు చేసినట్లు డిస్కమ్ పేర్కొంది. తాజాగా మరోసారి బిడ్లను ఆహ్వానించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వేర్వేరు ప్రాంతాలకు విద్యుత్ పంపిణీ చేస్తున్న డిస్కమ్‌లు మొత్తం 2.5 కోట్ల స్మార్ట్‌మీటర్ల కోసం టెండర్లు ఆహ్వానించాయి. ఇందుకోసం అదానీ గ్రూప్ సహా జీఎంఆర్, ఎల్అండ్‌టీ, ఇంటెల్లి స్మార్ట్ ఇన్‌ఫ్రా కంపెనీలు బిడ్లు దాఖలు చేశాయి. అయితే, అన్ని కంపెనీల కంటే అదానీ గ్రూప్ తక్కువ మొత్తానికి బిడ్ దాఖలు చేసింది. ఒక్కో స్మార్ట్ మీటర్‌ను రూ.10 వేలు చొప్పున అందించేందుకు సిద్ధమైంది. అయితే, ఒక్కో స్మార్ట్‌మీటర్‌ను రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రూ.6వేలుగా పేర్కొంది. దీంతో పోలిస్తే అదానీ గ్రూప్ దాఖలు చేసిన మొత్తం చాలా అధికమని పవర్ ఇంజినీర్స్ ఫెడరేషన్ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎంవీవీఎన్ఎల్ స్మార్ట్‌మీటర్ల టెండర్‌ను రద్దు చేసింది. అయితే, బిడ్లు దాఖలు చేసిన నాలుగు కంపెనీలకూ ఇప్పటివరకు స్మార్ట్‌మీటర్లు తయారు చేసిన అనుభవం లేకపోవడం గమనార్హం. మిగిలిన డిస్కమ్‌లు సైతం ఇదే బాటను అనుసరించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్మార్ట్‌మీటర్ల టెండర్‌పై యూపీ విద్యుత్ వినియోగదారుల ఫోరం మండిపడుతోంది. దొడ్డిదారిన విద్యుత్ సంస్థలను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అని ఆరోపించింది.

## జమ్ములో అక్రమ నిర్మాణాల కూల్చివేత..
# రాళ్లు రువ్వి స్థానికుల నిరసన, బెదిరింపులు



జమ్ము కశ్మీర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత పర్వం కొనసాగుతున్నది. అధికారుల తీరును నిరసిస్తూ పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. కూల్చివేతలు జరుపుతున్న రెవెన్యూ సిబ్బందిపై రాళ్లతో దాడి చేశారు. స్థానికుల రాళ్ల దాడిలో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. ఓ షోరూం యజమానితో పాటు ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కూల్చివేత పనులు నిలపాలంటూ ఉగ్రవాద సంస్థ నుంచి అధికారులకు బెదిరింపులు కూడా వస్తున్నాయి. ఆప్, కాంగ్రెస్, ఇతర స్థానిక పార్టీలు స్థానికులకు మద్దతుగా నిలిచాయి. జమ్ములోని మాలిక్ బజార్‌లో ఓ షోరూమ్‌ను జేసీబీతో కూల్చివేసేందుకు ప్రయత్నించగా రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులకు గాయాలయ్యాయి. షోరూమ్ యజమాని సహా ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. జమ్ములోని మైసమ్మ, సుంజ్వాన్, బతిండి, నర్వాల్ బైపాస్ ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. కూల్చివేత పనులు ఆపకపోతే తీవ్ర చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులను తీవ్రవాద సంస్థ టీఆర్ఎఫ్ బెదిరించింది. జమ్ముకశ్మీర్‌ను బీజేపీ ఆఫ్ఘనిస్తాన్‌గా మార్చిందని పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. ఆప్, కాంగ్రెస్‌తోపాటు ఇతర స్థానిక పార్టీలు ప్రజల ఆందోళనలో పాలుపంచుకున్నాయి. పేదలను ఇబ్బంది పెట్టే చర్యలను ఎంతమాత్రమూ ఉపేక్షించేది లేదని అన్ని పార్టీలు ముక్తకంఠంతో నినదించాయి. దక్షిణ కశ్మీర్‌లో కిసాన్ తెహ్రీక్ అసోసియేషన్ బ్యానర్ కింద పెద్ద సంఖ్యలో ప్రజలు నిరసన ర్యాలీ చేపట్టారు. 'ఇది మా భూమి.. మీ ఆదేశాలను పాటించం' అంటూ నినాదాలు చేశారు. లాల్‌చౌక్‌లో దుకాణాలను మూసివేసి నిరసన తెలిపారు. మరోవైపు జమ్ము కశ్మీర్‌లో వేర్పాటువాద నేతలపై చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అనంత్‌నాగ్ జిల్లాలో హురియత్ కాన్ఫరెన్స్ నాయకుడు కాజీ యాసిర్ షాపింగ్ కాంప్లెక్స్‌ను బుల్‌డోజర్‌తో ధ్వంసం చేశారు. కేంద్ర మాజీ మంత్రి దివంగత మహ్మద్ మక్బూల్ దార్ భార్య నుంచి ఆక్రమణకు గురైందని ఆరోపిస్తున్న దాదాపు 11 వేల చదరపు అడుగుల భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఇక్కడ ఆక్రమణలకు గురైన భూములను కొందరు బడా స్వార్థపరులు తీసుకుంటున్నారని, వాటిని ప్రజలకు తిరిగి అందజేయనున్నట్లు కేంద్ర పాలిత ప్రాంతం ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్‌కుమార్ మెహతా తెలిపారు.

## భారతీయులకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై
# ఎందుకింత మక్కువ?



దిల్లీ: భారత్‌లో అనేక మదుపు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్లు, స్టాక్ మార్కెట్లు, బీమా పథకాలు, బాండ్లు, పోస్టాఫీస్ పొదుపు పథకాలు ఇలా చాలా మార్గాల్లో డబ్బును మదుపు చేయొచ్చు. కానీ, ఫిక్స్‌డ్ డిపాజిట్ కు ఉన్న ఆదరణ మాత్రం అంతాఇంతా కాదు. ఇప్పటికీ అత్యధిక మంది భారతీయులు దీన్నే తమ మదుపు మార్గంగా ఎంచుకుంటున్నారు. దీని వెనుక ఉన్న కారణాలను తాజాగా ఓ సర్వే బయటపెట్టింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ ఆదరణపై కువేరా అనే 'ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్షియల్ ప్లానింగ్' సంస్థ సర్వే నిర్వహించింది. దాదాపు 16 లక్షల మంది మదుపర్ల నుంచి ఇది అభిప్రాయాలను సేకరించింది. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకులు సహా ఇతర ఆర్థిక అనిశ్చితుల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ల కు ఎలాంటి ముప్పు ఉండదని చాలా మంది తెలిపారు. దాదాపు 44 శాతం మంది ఈ కారణంగానే ఎఫ్‌డీ ని ఎంచుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు కావాల్సినప్పుడు సురక్షితంగా డబ్బును వాపస్ తీసుకోవడానికి ఎఫ్‌డీ కంటే మేలైన మార్గం లేదని మరికొంత మంది తెలిపారు. మరో 23 శాతం మంది ద్రవ్యోల్బణాన్ని అధిగమించడం కోసం తమ అత్యవసర నిధిని ఎఫ్‌డీల్లో పెడుతున్నట్లు వెల్లడించారు. 2017లో సెబీ నిర్వహించిన సర్వేలోనూ ఇదే తరహా ఫలితాలు వచ్చాయి. అప్పటికీ.. ఇప్పటికీ భారతీయ మదుపర్ల ఆలోచనల్లో పెద్దగా తేడా లేకపోవడం గమనించాల్సిన విషయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అప్పట్లో సెబీ నిర్వహించిన సర్వేలో దాదాపు 95 శాతం మంది తమ డబ్బును ఫిక్స్‌డ్ డిపాజిట్ల లో ఉంచడానికే మొగ్గు చూపారు. కేవలం 10 శాతం మంది మాత్రమే మ్యూచువల్ ఫండ్లు, స్టాక్‌లను ఎంచుకున్నారు. "ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ రెపోరేటును పెంచుతోంది. ఎఫ్‌డీ ల్లో మదుపు చేయడానికి ఇది సరైన సమయం. రాబోయే రోజుల్లో ఈ మార్గంలో పెట్టుబడులు భారీగా పెరుగుతాయని ఆశిస్తున్నాం. ఎఫ్‌డీ లు సురక్షితమైనవే కాకుండా స్థిరమైన రాబడినిస్తాయి. చాలా మంది భారతీయులు ఎఫ్‌డీలవైపు ఆకర్షితులవుతున్నారు. ముఖ్యంగా పెద్దగా నష్టభయాన్ని భరించలేని వారికి ఇది మంచి మార్గం" అని కువేరా సహ వ్యవస్థాపకుడు గౌరవ్ రస్తోగీ అన్నారు.

# ఆ రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపాం: తుర్కియేలోని సిక్కోలు వాసులు

గాఢ నిద్రలో ఊహించని విపత్తు.. కళ్లు తెరిచేలోగా అల్లకల్లోలం.. కళ్లముందే పేకమేడలా కూలిన భవనాలు.. శిథిలాల కింద ఛిద్రమైన వేల జీవితాలు.. ప్రకృతి ప్రకోపానికి అతలాకుతలమైన తుర్కియే (%బతీనివఎ%)లో ఇప్పుడు ఎటు చూసినా కన్పిస్తున్న హృదయ విదారక దృశ్యాలివి..! భూకంపం సృష్టించిన విలయానికి ఎన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. సర్వం కోల్పోయి వారంతా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మరోవైపు ఉపాధి నిమిత్తం భారత్ నుంచి ఎంతోమంది తుర్కియేకు వెళ్లగా.. ఇప్పుడు వారి పరిస్థితి ఎలా ఉందోనని స్వదేశంలో ఉన్న కుటుంబీకులు భయపడుతున్నారు. వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే ఈ విపత్తు నుంచి వారు సురక్షితంగా బయటపడ్డారని తెలుసుకుని వారంతా ఊపిరి పీల్చుకున్నారు. తుర్కియేలోని అదానా నగరానికి సమీపంలో ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన యువకులు వివిధ నిర్మాణ, ఇతర రంగాల్లో ఉపాధి పొందుతున్నారు. భారీ భూకంపం సంభవించడంతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తుర్కియేలో ఉన్న కవిటి, సోంపేట, కంచిలి ప్రాంత యువకులతో 'ఈనాడు.నెట్' మాట్లాడింది. ప్రకంపనలు వచ్చిన సమయంలో వారి పరిస్థితేంటి?అనేది తెలుసుకునే ప్రయత్నం చేసింది. కంటైనర్లలో ఏర్పాటు చేసిన బసలో తామంతా ఉండటంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని వారు తెలిపారు. కానీ ఆ రాత్రంగా బిక్కుబిక్కుమంటూ గడిపామని తెలిపారు. "మేం తుర్కియేలోని అదానా నగరానికి సమీపంలో ఉన్నాం. మా ప్రాంతం సిరియా సరిహద్దుకు సుమారు 300 కి.మీ దూరంలో ఉంటుంది. ఓ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్నాం. సోమవారం వేకువజామున 4.15 గంటల సమయంలో భూ ప్రకంపనలు వచ్చాయి. మేం కంటైనర్లలో నిద్రపోతున్నాం. భూకంపం వచ్చిన సమయంలో మా బెడ్స్ అన్నీ కదిలాయి. దీంతో మేం నిద్ర లేచి గట్టిగా కేకలు పెట్టాం. వెంటనే మిగతా అందర్నీ నిద్రలేపి కంటైనర్ నుంచి బయటకు పరుగులు తీశాం. ఏం జరిగిందనేది తొలుత మాకూ అర్థం కాలేదు. ఆ తర్వాత అది భూకంపం అని తెలిసింది. ఆ తర్వాత పలుమార్లు మళ్లీ భూమి కంపించింది.

# ఉనికి కోసం ల్యాండ్‌ఫోన్ ఊగిసలాట

ట్రింగ్‌ట్రింగ్.. ట్రింగ్‌ట్రింగ్.. అంటూ మార్మోగిన ల్యాండ్‌లైన్ టెలిఫోన్ క్రమంగా కనబడకుండా పోతున్నది. రెండు దశాబ్దాల క్రితం స్టేటస్ సింబల్‌గా పిలుచుకునే టెలిఫోన్ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పూర్తిగా అదృశ్యమవుతున్నది. పట్టణ ప్రాంతాల్లో మాత్రం కాస్త తన ఉనికి కాపాడుకునేందుకు ఊగిసలాడుతున్నది. కాలగమనంలో అరచేతిలోకి సెల్‌ఫోన్ వచ్చి చేరడంతో ల్యాండ్‌లైన్‌కు ఆదరణ కరువైంది. ఒకప్పుడు ఇండ్లల్లో రాజసానికి సింబాలిక్‌గా నిలిచిన ల్యాండ్‌ఫోన్.. సెల్‌ఫోన్ సునామీతో నేడు మ్యూజియం వస్తువుగా మారింది. శతాబ్దాలుగా పట్టణాలకే పరిమితమైన టెలిఫోన్ సౌకర్యం 1988లో మండలాలు, పెద్దపెద్ద గ్రామ పంచాయతీలకు వచ్చింది. ఎవరితోనైనా మాట్లాడాలి అనుకుంటే పోస్టాఫీసుకు వెళ్లి ట్రంక్ కాల్ బుక్ చేసుకొని గంటల తరబడి కూర్చొని మాట్లాడి వచ్చేవారు. 2000 సంవత్సరం వరకు ఓ వెలుగు వెలిగిన బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్ సేవలు రానురాను తగ్గుముఖం పడుతూ 2006 సంవత్సరం నుంచి తన ఉనికిని కోల్పోవడం మొదలైంది. 2009లో మొబైల్ ఫోన్‌కు 3జీ సెక్టార్ రావడంతో ఎక్కడి నుంచైనా మాట్లాడుకునే సౌకర్యం ఉండడం, మెస్సేజ్‌లు పంపుకొనే వీలు కలగడంతో దాదాపు అందరూ అటువైపు మొగ్గు చూపారు. గ్రామగ్రామాన సెల్‌ఫోన్ టవర్లు ఏర్పాటు చేయడంతోపాటు సుమారు రెండేండ్ల పాటు జియో 4జీ సేవలు పూర్తి ఉచితంగా అందించడంతో ఆ సునామీలో ల్యాండ్‌లైన్ నిలువలేకపోయింది. ఇరవై ఏండ్ల క్రితం చదువుకొని ఉద్యోగం రాని నిరుద్యోగ యువత పట్టణాల్లో ఎస్టీడీ బూత్‌లు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేవారు. వీటిలో షిఫ్టుల పద్ధతిలో వేలాది మంది పనిచేసేవారు. కాలక్రమేనా ల్యాండ్‌లైన్ స్థానంలో కాయిన్ బాక్సులు రావడంతో పట్టణం నుంచి పల్లెల్లో వీధివీధినా ముఖ్యంగా దుకాణాల దగ్గర ఎక్కడ చూసినా రూపాయి కాయిన్ బాక్స్‌లు ఉండేవి. అంతే స్పీడ్‌గా స్మార్ట్ ఫోన్ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ సేవలన్నీ కనిపించకుండా పోయాయి. సుమారు మూడు దశాబ్దాల క్రితం ఏదైనా గ్రామంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఉందంటే అది పెద్ద వ్యాపార లావాదేవీలు ఉన్న గ్రామంగా గుర్తించేవారు. క్కడి నుంచైనా మాట్లాడుకునే సౌకర్యం ఉండడం, మెస్సేజ్‌లు పంపుకొనే వీలు కలగడంతో దాదాపు అందరూ అటువైపు మొగ్గు చూపారు. గ్రామగ్రామాన సెల్‌ఫోన్ టవర్లు ఏర్పాటు చేయడంతోపాటు సుమారు రెండేండ్ల పాటు జియో 4జీ సేవలు పూర్తి ఉచితంగా అందించడంతో ఆ సునామీలో ల్యాండ్‌లైన్ నిలువలేకపోయింది. ఇరవై ఏండ్ల క్రితం చదువుకొని ఉద్యోగం రాని నిరుద్యోగ యువత ఎవరింట్లోనైనా టెలిఫోన్ ఉందంటే వారిని ధనవంతులుగా, రాజకీయ నాయకులు, పెద్ద వ్యాపారవేత్తలుగానో చెప్పుకుంటూ వారిని సంపన్నులుగా భావించేవారు. కొంతకాలానికి ల్యాండ్‌లైన్ ఫోన్ మధ్యతరగతి వారి ఇండ్లకూ చేరింది. కాలగమనంలో అతి తక్కువ ధరకు సెల్‌ఫోన్లు రావడంతోపాటు ఇంట్లో వారు ఫోన్ మాట్లాడేందుకు ఎవరికి వారు ప్రైవసీకి అలవాటు పడడంతో ల్యాండ్‌లైన్ ఫోన్లు ఆదరణ కోల్పోయాయి. 2000 సంవత్సరం వరకు నిజామాబాద్ జిల్లాలో సుమారు 80-90వేల బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్ కనెక్షన్లు ఉండగా ప్రస్తుతం వీటి సంఖ్య ఆరు వేలకు పడిపోయింది. గ్రామాల్లో పూర్తిస్థాయిలో ల్యాండ్‌లైన్లు కనుమరుగవ్వగా పట్టణాల్లోని ప్రభుత్వ కార్యాలయాలైన విద్యుత్, పోలీస్‌స్టేషన్, రెవెన్యూ, హాస్పిటల్, బ్యాంకులు, పెద్దపెద్ద వ్యాపార సంస్థల్లో మాత్రమే ల్యాండ్‌ఫోన్లు కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా కనుమరుగై పోవడంతో ఉద్యోగుల సంఖ్య కూడా భారీగా తగ్గింది. టెక్నాలజీ పెరగడంతో ల్యాండ్‌లైన్ కనెక్షన్లు తగ్గాయి. ల్యాండ్‌లైన్ ఫోన్ వాడడంతో రేడియేషన్ సమస్య ఉండదు. కానీ చాలా మంది వినియోగదారులు వైర్‌లెస్ ఫోన్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. బీఎస్ఎన్ఎల్ ద్వారా గతంలో



80-90 వేల కనెక్షన్లు ఉండేవి. ప్రస్తుతం 6వేల కనెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ల్యాండ్‌లైన్ ఫోన్‌కు అయ్యే ఖర్చుతో సెల్‌ఫోన్ వస్తుండడంతో అందరూ అటు వైపే మొగ్గుచూపారు. దీనికి తోడు 2015లో వచ్చిన ఓ ప్రైవేట్ నెట్‌వర్క్ రెండేండ్ల వరకూ ఉచిత సేవలు అందించడంతో బీఎస్ఎన్ఎల్‌కు కనెక్షన్లు తగ్గాయి. అయినప్పటికీ ల్యాండ్‌లైన్ ఫోన్ స్థానంలో కొత్తగా ఫైబర్ టూ హోం (బ్రాడ్‌బ్యాండ్)కనెక్షన్ ఇస్తున్నాం. మొబైల్‌తో పోలిస్తే ల్యాండ్‌లైన్ ఫోన్‌కు అయ్యే ఖర్చు ఎక్కువ. ఎప్పుడైతే అందరూ ప్రైవసీకి అలవాటు పడ్డారో అప్పటి నుంచి ల్యాండ్‌లైన్ ఫోన్‌కు ఆదరణ తగ్గిపోవడమేకాక అంతగా ఎవరూ ఇష్టపడడం లేదు. 2005లో బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్ కనెక్షన్ ఉండేది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక 2018లో ల్యాండ్‌లైన్ కనెక్షన్‌ను తొలగించాం. స్మార్ట్‌ఫోన్ ద్వారా అందే సమాచారం, వినోదం ల్యాండ్‌ఫోన్‌లకు ఉండకపోవడంతో కాలక్రమేనా వాటికి ఆదరణ తగ్గుతూ వచ్చింది.

# పీఎం-కిసాన్ మొత్తం పెంపుపై కేంద్రం క్లారిటీ

దిల్లీ: రైతుల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన పీఎం- కిసాన్ సమ్మాన్ నిధి మొత్తాన్ని పెంచుతారంటూ కొన్నాళ్లుగా వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ పథకం కింద ఏడాదికి రూ.6వేలు చొప్పున కేంద్రం అందిస్తోంది. రూ.2 వేలు చొప్పున మూడు విడతల్లో ఈ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇప్పుడున్న మొత్తానికి మరో రూ.2వేలు జత చేస్తారని, బడ్జెట్‌లో ఆ మేర బడ్జెట్‌లో ప్రకటన ఉంటుందని అంతా ఆశించారు. అయితే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎలాంటి ప్రకటనా చేయలేదు. తాజాగా కిసాన్ సమ్మాన్ నిధి పెంపుపై తాజాగా కేంద్రం స్పష్టతనిచ్చింది. ప్రస్తుతానికి పీఎం-కిసాన్ మొత్తాన్ని పెంచే ఉద్దేశమేదీ లేదని కేంద్రవ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ చెప్పారు. ఈ మేరకు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. జనవరి 30 వరకు అర్హులైన రైతులకు మొత్తం రూ.2.24 లక్షల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నూరు శాతం నిధులు సమకూరుస్తోంది.



# కొత్త యాప్.. హాజరు గల్లంతు

## వేతనాలు కోల్పోతున్న ఉపాధి కూలీలు


గోదావరిఖని:హాజరుతో పాటు పనుల్లో అక్రమాలు వెలుగు చూసిన క్రమంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన యాప్ కూలీల వేతనాలపై ప్రభావం చూపుతోంది. యాప్ద్వారా కూలీల హాజరు గల్లంతయ్యే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లాలో కొత్తగా అమలులోకి వచ్చిన ఈ విధానంతో తాము నష్టపోతున్నామని ఉపాధి కూలీలు వాపోతున్నారు. సర్వరు సక్రమంగా రాకపోగా సమయానికి కొన్ని నిమిషాలు ఆలస్యమైనా అందులో నమోదు కావడం లేదు. ఇది వరకు రాతపూర్వకంగా వేసే హాజరు స్థానంలో ఎన్ఎంఎం ఎస్(నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) విధానాన్ని తీసుకువచ్చారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి తీసుకువచ్చిన యాప్తో కూలీలు ఇబ్బంది పడుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది సైతం వారికి హాజరు వేయలేకపోతున్నారు. పాత విధానంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది సిబ్బంది అక్రమాలకు పాల్పడ్డారు. కూలీలు రాకున్నా వచ్చినట్లు.. పనులు చేయకున్నా చేసినట్లు నమోదు చేసుకునే అవకాశం ఉండేది. తాజాగా వచ్చిన ఎన్ఎంఎంఎస్ విధానం ద్వారా వాటికి అడ్డుకట్ట వేసే అవకాశం ఉంది. పాత విధానంలో హాజరు, చేసిన పనుల వివరాలు సామాజిక తనిఖీల్లో అనేక సార్లు తప్పుగా వెలుగు చూశాయి. కొత్త యాప్ ద్వారా కూలీల చిత్రాలను పని స్థలంలోనే తీసి అంతర్జాలంలో నమోదు చేయాలి. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే యాప్ అందుబాటులో ఉంటుంది. ఈ సమయాల్లోనే కూలీల చిత్రాలు అప్లోడ్ చేయాలి. ఈ సమయాల్లో కూలీలు అందుబాటులో లేకపోయినా.. సర్వర్



మొరాయించినా కూలీల హాజరు నమోదు కాదు. దీంతో వారికి ఆరోజు వేతనాలు జమకావు. కొత్త విధానం ద్వారా చాలాసార్లు హాజరు పడటం లేదు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నాం. హాజరు నమోదు చేసుకునే సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా తీసుకోవడం లేదు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా ప్రత్యేక సమయంలోనే నమోదు చేసుకోవాలి. అప్పుడే ఆ రోజు చేసిన పని లెక్కలోకి వస్తుంది. ఉదయం నమోదై సాయంత్రం హాజరు పడకపోయినా రోజంతా పనిచేయనట్లే వస్తోంది. కొన్ని సాంకేతిక సమస్యలున్నాయి. కొత్త యాప్ వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో ఇబ్బందులు వస్తున్నాయి. వాటిని అధిగమించేం దుకు చర్యలు తీసుకుంటున్నాం. వేసవి కాలం నాటికి పూర్తిస్థాయిలో సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటాం. సర్వర్ సమస్యతో పాటు పని స్థలంలో అంతర్జాలం అందుబాటులో లేకపోయినా ఇబ్బంది వస్తుంది. కింది స్థాయి సిబ్బంది నుంచి సమస్యకు సంబంధించిన పూర్తి సమాచారం తెప్పించుకుంటున్నాం. వాటిని అధిగమించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం.

# నిండా నీరు.. ముందుకు కదలని తీరు

## మరమ్మతులకు నోచుకోని ఎగువ మానేరు కాల్వలు, తూంలు



ముస్తాబాద్:ఏళ్ల తరబడి ఎగువ మానేరు జలాశయం కాల్వలో పేరుకుపోయిన తుంగ, పిచ్చి మొక్కలు తొలగించడం లేదు. అక్కడక్కడ ఉపాధి కూలీల ద్వారా పూడిక తొలగిస్తూ నామ మాత్రపు చర్యలు చేపడుతున్నారే తప్పా పూర్తిస్థాయిలో పనులు చేపట్టిన దాఖలాలు లేవు. నిధుల మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నా వాటికి మోక్షం కలగడం లేదు. ఎగువ మానేరులో జలకళ సంతరించుకొన్నప్పటికీ చివరి ఆయకట్టు వరకు నీరందని పరిస్థితి ఉంది. కాల్వలు, తూంల మరమ్మతులు చేపట్టాలని వేడుకొంటున్నా ఫలితం ఉండటం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంభీరావుపేట మండలం నర్మాలలో ఎగువ మానేరు జలాశయం ఉంది. దీని సామర్థ్యం 31 అడుగులు కాగా, ప్రస్తుతం 26 అడుగుల వరకు నీరు ఉంది. యాసంగి సాగు కోసం మూడు మండలాల్లోని ఆయకట్టుకు డిసెంబరు 16న ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కలిసి నీటిని విడుదల చేశారు. కుడి కాల్వ ద్వారా గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మూడు మండలాల్లోని నర్మాల, కోళ్లమద్ది, కొత్తపల్లి, లింగన్నపేట, మల్లారెడ్డిపేట, బండలింగంపల్లి, గోపాల్పల్లె, రాంరెడ్డిపల్లె, కొండాపూర్, గూడెం, గూడూరు, నామాపూర్, ముస్తాబాద్, పోత్గల్, తెర్లుమద్ది గ్రామాల ఆయకట్టుకు సాగునీరందుతుంది. మూడు మండలాల్లో కలిపి 13 వేలకు పైగా ఆయకట్టు ఉండగా, అత్యధికంగా ముస్తాబాద్ మండలంలోనే 8,556 ఎకరాల ఆయకట్టు ఉంది. ఎగువ మానేరు నుంచి తెర్లుమద్ది చివరి ఆయకట్టు వరకు 22 డిస్ట్రిబ్యూటర్లు ఉండగా, చిన్న చిన్న డిస్ట్రిబ్యూటర్లు దాదాపు 40 వరకు ఉన్నాయి. కాల్వల ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. కాల్వలు, తూంలు, షట్టర్లు చెడిపోయి ఏళ్లు కావస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఎగువ మానేరు కాల్వలో అక్కడక్కడ ఉపాధి హామీ కూలీల ద్వారా పూడిక, పిచ్చి మొక్కలను తొలగించినప్పటికీ మరికొన్ని చోట్ల బాగా పెరిగిపోయాయి. నీరు ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాగు నీరు సాఫీగా పారేందుకు కాల్వలు, తూంల మరమ్మతులు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు. మాది తెర్లుమద్ది గ్రామం. ఎగువ మానేరు కాల్వ నీటిపై ఆధారపడి రెండెకరాల పొలం సాగవుతుంది. యాసంగి సాగు కోసం ఎగువమానేరు కాల్వ ద్వారా నీరు వదలారు. సంతోషంగా ఉంది. మండల కేంద్రంలోని మురుగు వచ్చి ఎగువ మానేరు కాల్వలో చేరుతుంది. దీంతో చెత్తచెదారం ఇందులో చేరి నీరు కలుషితమతుంది. కాల్వలో అక్కడక్కడ తుంగ, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి కొంత ఇబ్బంది తలెత్తుతుంది. ఏళ్ల తరబడి కాల్వలు, తూంలు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవు. అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు చేసి పంట చేతికొచ్చే వరకు సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

# సహాయకులు లేక మూతపడుతున్న పశువైద్య ఉపకేంద్రాలు



కోదాడ : ప్రభుత్వం పాడి రైతులకు గేదెలను, మాంసం ఉత్పత్తి కోసం గొర్రెలు, మేకలను పలు రకాల రాయితీలతో అందిస్తోంది. కానీ వీటి సంరక్షణకు ఏర్పాట్లు చేయకపోవడంతో వందల సంఖ్యలో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల వారికి అవగాహన కొరవడటం, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం పశువులకు శాపంగా మారుతోంది. ఏడాదికి ఒక్కసారి గ్రామంలో నట్టల నివారణ శిబిరాల పేరిట రెండు రోజులు హడావుడి చేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 41 ప్రాథమిక పశు వైద్యశాలలు, 5 ప్రాంతీయ పశు వైద్యశాలలు,

42 ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 15 పశు వైద్య ఉపకేంద్రాల్లో సహాయకులు లేక వారానికి ఒక్కరోజే ఉపకేంద్రాలు తెరుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సిబ్బంది లేకపోవడంతో మూసి ఉంటున్నాయి. ప్రభుత్వం 108 తరహాలో పశువులను వైద్యశాలలకు తరలించేందుకు సంచార పశు వైద్యశాల పేరుతో 1962 టోల్ఫ్రీ నంబరును అందుబాటులోకి తెచ్చింది.

దీనిపై గ్రామీణ రైతులకు అవగాహన లేదు. గ్రామీణ ప్రాంతాల్లో దీని పనితీరుపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వంపై ఉంది. వారంలో ఒక్కరోజు ఉపకేంద్రం తెరుస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పశువులు రోగాల బారిన పడినప్పుడల్లా పక్క గ్రామాలకు తీసుకెళ్తున్నాం. గ్రామంలో పశు వైద్య సహాయకులను వెంటనే భర్తీ చేసి సేవలు ప్రారంభించాలి. గ్రామస్థులకు పశుపోషణే జీవనాధారం. జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు తమ సమస్యను మొర పెట్టుకున్నా పట్టించుకోలేదు.

# ఆరోగ్య ఉప కేంద్రాలకు మహర్దశ



మెట్పల్లి:నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాలకు మహర్దశ పట్టనుంది. పలు కేంద్రాలకు సొంత భవనాలు సమకూరనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలు సొంత భవనాలు లేక పంచాయతీ కార్యాలయాలు, అద్దె గదుల్లో అసౌకర్యాల మధ్య సేవలు అందిస్తుండగా కొన్ని సొంత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. హామీ ఇచ్చిన మంత్రి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని 36 ఆరోగ్య కేంద్రాల సొంత భవనాల నిర్మాణానికి రూ.7.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైద్యసేవలు అందించ డంలో సిబ్బంది, సేవలు పొందడంలో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెలలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్రావు కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించగా ఎమ్మెల్యే విద్యాసాగర్రావు నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాల పరిస్థితిని వివరించారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. హామీ ఇచ్చిన మంత్రి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని 36 ఆరోగ్య కేంద్రాల సొంత భవనాల నిర్మాణానికి రూ.7.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు సమకూరడం వల్ల గ్రామాలు, పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది మెట్పల్లి మండలం జగ్గాసాగర్లోని ఆరోగ్య ఉప కేంద్రం. ఇక్కడ సొంత భవనం లేక గ్రామ పంచాయతీలోని ఓ చిన్న గదిలో ఏర్పాటు చేశారు. పంచాయతీలో నిర్వహిస్తుండడంతో అవసరాల నిమిత్తం పంచాయతీ కార్యాలయానికి వచ్చే వారు, వైద్యం కోసం వచ్చే వారు అసౌకర్యానికి గురవుతున్నారు.

# ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్పై అసమ్మతి గళం..

కొత్తగూడెం : ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుపై పలువురు కౌన్సిలర్లు అసమ్మతి గళం విప్పారు. ఛైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తమను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. బినామీ పేర్లతో కాంట్రాక్టులు చేస్తున్నారని విమర్శించారు. ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అనుమతివ్వాలని 15 మంది కౌన్సిలర్ల సంతకాల తో పదకొండు మంది కౌన్సిలర్లు కలెక్టరేట్కు వచ్చారు. కలెక్టర్ను కలిసేందుకు అధికారులు ఐదుగురిని మాత్రమే అనుమతిం చారు. కౌన్సిలర్లు ఇచ్చిన ఫిర్యాదు చెల్లదని, అవిశ్వాస తీర్మాన సమావేశం ఏర్పాటు చేయడం సాధ్యపడదని కలెక్టర్ బదులిచ్చినట్లు సమాచారం. తమ సమస్య ఏంటో కలెక్టర్ తెలుసుకునే ప్రయత్నం చేయలేదని, కనీసం దరఖాస్తు తీసుకోకుండా అగౌరపరిచారంటూ మహిళా కౌన్సిలర్లు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు జోక్యం చేసుకుని అక్కడి నుంచి పంపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు చీమల సుజాత, పత్తి స్వప్న, కొండపల్లి సరిత, గిన్నా రపు రజిత, తోట లలిత శారద, కడగంచి పద్మ, సంద బింధు, సిలివేరు అనిత, పాబోలు స్వాతి, తార, కొక్కు నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్ తమ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇల్లెందు పురపాలికలో 24 వార్డులుండగా 16 మంది కౌన్సిలర్లు కలెక్టరేట్కు వచ్చామన్నారు. ఛైర్మన్పై ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పాలకవర్గం ఏర్పడి



మూడేళ్లు పూర్తయిన క్రమంలో ఛైర్మన్పై అసమ్మతి కౌన్సిలర్లు అవిశ్వాసానికి పూనుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ఇతర కౌన్సిలర్ల మధ్య ఏడాది నుంచి జరుగుతున్న రగడ తెలిసిందే. ఛైర్మన్పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గతంలోనే కొంత మంది కౌన్సిలర్లు రహస్యంగా సంతకాలు సేకరించారు. రాష్ట్ర స్థాయి నాయకుల జోక్యంతో వెనక్కి తగ్గారు. భారాసలో ఉంటూనే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ హరిసింగ్నాయ క్కు ప్రీతిపాత్రులుగా ఉన్న కౌన్సిలర్లు అధికార పార్టీ ఛైర్మన్పై అవిశ్వాస తీర్మాసానికి ఆమోదం తెలిపాలంటూ కలెక్టర్ను ఆశ్రయించటం గమనార్హం. అసమ్మతి కౌన్సిలర్లకు అధికార పార్టీలోని పెద్దల అండదండలున్నాయనే ప్రచారం జరుగుతోంది. అసమ్మతి వర్గానికి వైస్ ఛైర్మన్ జానీపాషా, కౌన్సిలర్ మడత రమ మద్దతు తెలపుతున్నట్లు సమాచారం. అసమ్మతి కౌన్సిలర్లు కలెక్టరేట్ నుంచి రహస్య క్యాంపునకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

# పంచాయతీలకు నిధులు.. కొనసాగుతున్న పనులు



గజ్వేల్ : ఉపాధిహామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.60 కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు ఇటీవల జారీ చేసింది. పల్లె ప్రగతి, 15వ ఆర్థిక సంఘం నిధులు సరిపో క ఇబ్బందుల్లో ఉన్న పాలకవర్గాలకు తాజాగా మంజూరు కావడం కొంత ఊరటనిచ్చింది. గతేడాది ఇదే పథకం కింద రూ.62 కోట్లతో చేయగా బిల్లుల చెల్లింపు ఆలస్యమైంది. మార్చి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. జిల్లాలో 499 పంచాయతీలకు ఉపాధి పథకంలో మురుగు కాల్వలు సీసీ రోడ్ల నిమిత్తం ఏటా నిధులను విడుదల చేస్తున్నారు. కూలీల చెల్లింపులకు 40 శాతం, నిర్మాణ సామగ్రికి 60 శాతం నిధులు కేటాయిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచనతో కలెక్టర్ ఛైర్మన్గా ఉన్న కమిటీ ప్రతిపాదనలు పంపించడంతో మంజూరు చేశారు. రహదారుల నిర్మాణంలో ఎంపీడీవో, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గతంలో హడావిడిగా చేయడంతో కొన్నిచోట్ల నాణ్యత లోపించింది. ఆర్థిక సంవత్సరం లోపు చేయకపోతే నిధులు వెనక్కి వెళతాయి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.60 కోట్లు మంజూరయ్యాయని సిద్దిపేట పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రావు చెప్పారు. దుబ్బాక పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్అండ్బీ తారు రహదారులు అక్కడక్కడా గుంతలు, కంకర తేలాయి. వాహనదారులు తిప్పలు పడుతున్నారు. పట్టణం నుంచి చేర్వాపూర్ మీదుగా హబ్షీపూర్కు వెళ్లే దారిపై రామసముద్రం చెరువు కట్ట వద్ద గుంతలు ఏర్పడ్డాయి. రెణ్నెల్ల క్రితం మంత్రుల పర్యటన సందర్భంగా తాత్కాలిక మరమ్మతులు చేశారు. ప్రస్తుతం మళ్లీ అదే దశకు రోడ్లు చేరాయి. దుబ్బాక నుంచి లచ్చపేటకు వెళ్లే మార్గంల పెద్దమ్మ గుడి ముం దుతారు రోడ్డుపై కంకర తేలింది. ఇటీవల దుబ్బాక ముదిరాజ్ సంఘం ప్రతినిధులు రెండుపూడ్చారు. పెద్ద చెరువు అడుగు నుంచి నీరు లీకేజీ అవుతుండటంతో రోడ్డు బురదగా మారుతోంది. దుబ్బాక నుంచి దుంపలపల్లి దారి అస్తవ్యస్తంగా తయారైంది. దుబ్బాక-ముస్తాబాద్ రెండు వరుసల రహదారి నిర్మాణానికి అతి త్వరలోనే రూ.13 కోట్లతో పనులు ప్రారంభించనున్న ఆర్అండ్బీ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

హుస్నాబాద్ :గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్కుమార్ అన్నారు. అక్కన్నపేట మండలం చౌడుతండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని గిరిజనులు ఎన్నో ఏళ్లగా పోరాడినా ఏ ప్రభుత్వం పట్టించుకోలే దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ గిరిజన తండాలు గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ శాతాన్ని 10కి పెంచారని, దీని అమలుకు ప్రత్యేక జీవో జారీ చేశారన్నారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేందుకు కృషి చేస్తానన్నారు. కేయూ విశ్రాంత ప్రొఫెసర్ సీతారాంనాయక్ మాట్లాడుతూ ఒకే భాష, ఒకే వేషధారణతో దేశవ్యాప్తంగా 17 కోట్ల గిరిజనులు ఉన్నారు. ట్యాంక్బండ్పై సేవాలాల్, ఠానే నాయక్ విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. అంతకుముందు అక్కన్నపేట నుంచి చౌడుతండా వరకు ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మహిళల సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. బంజారాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ రాజ్కుమార్ జాదవ్, తెరాస రాష్ట్ర కార్యదర్శి రూప్సింగ్, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ తిరుపతినాయక్, ఎంపీపీలు మాలోతు లక్ష్మి, లకావత్ మానస, జడ్పీటీసీ సభ్యురాలు భూక్యా మంగ, ఎమ్మెల్యే సతీశ్కుమార్, లంబాడా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ వనరులపై నిర్లక్ష్యం..!



కొత్తగూడ :కొత్తగూడ మండలం ఏజెన్సీలో నిక్షేప వనరులు మెండుగా నెలకొన్నాయి.. వనరుల సద్వినియోగంతో ఇక్కడి గిరిజనులకు ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో బొగ్గు, చైనాక్లే (తెల్లబంకమట్టి) నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నిక్షేపాల వినియోగంపై పాలకులు దృష్టిసారించడంపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఉపాధి అవకాశాల కోసం ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ చర్యతో ఏజెన్సీ గ్రామాల్లోని ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థికంగా పురోభివృద్ధిని పొందుతారు. పోడు వ్యవసాయం, ఇతర అటవీ ఉత్పత్తులపై ఆధారపడుతూ జీవించే ఆదివాసీలకు ఇక్కడి వనరులతో ఉపాధి మార్గాలను చూపించేందుకు అనువైన ప్రాంతంగా కొత్తగూడ, గంగారం మండలాలున్నాయి. ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలను కల్పించాలని స్థానిక ఆదివాసీలు కోరుతున్నారు. గంగారం మండలం మడగూడ గ్రామ శివారులో చైనాక్లే నిక్షేపాలు పుష్కలంగా నెలకొన్నాయి. ఈ ప్రాంతపు గిరిజనులు ఉపాధి పొందేందుకు వాగుల ప్రాంతంలో తేలిన చైనాక్లే నిక్షేపాలను తవ్వి వెలికి తీసి సున్నంరాయిగా భావించి వినియోగిస్తున్నారు. కొందరు చాలా తక్కువ ధరకు వీటిని విక్రయిస్తుండడంతో వీరి కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదు. ఇక్కడి నిక్షేపాలను పరీక్షించిన భూగర్భశాఖ అధికారులు ఇవి సున్నంరాయి కాదని నాణ్యమైన 'చైనాక్లే' నిక్షేపమని పేర్కొన్నారు. దీని ద్వారా సిరామిక్ పరిశ్రమలు నెలకొల్పవచ్చని సూచించారు. కప్పులు, సాసర్లు, గ్లాసులు, టైల్స్ లాంటి పరికరాలను ఉత్పత్తి చేయవచ్చన్నారు. కొత్తగూడ, గంగారం మండలాల్లోని గ్రామాల్లోని భూగర్భంలో బొగ్గునిల్వలు ఉన్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. భూగర్భంలోని బొగ్గు నిక్షేపాలు కొన్ని ప్రాంతాల్లో భూమిపై పొర కిందనే దర్శనమిస్తున్నాయి. పూనుగొండ్ల గ్రామశివారులోని పుల్సంవాగులో వరద తీవ్రతకు కోతకు గురైనా వాగులో బొగ్గు నిల్వలు బయటపడ్డాయి. కొత్తగూడ, గంగారం మండలంలోని భూగర్భంలో బొగ్గు నిక్షేపాలున్నట్లు అధికారులు గుర్తించారు. పూనుగొండ్లవాగులోని బొగ్గునిక్షేపాలను పలువురు అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి.

### అధికారుల పనితీరుపై సభ్యుల ఆగ్రహం

ధర్మారం: అధికారుల పనితీరుపై ధర్మారం మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ అధ్యక్షతన సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. మన ఊరు-మనబడి పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించినా అధికారులు పర్యవేక్షిం చడం లేదని సభ్యులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేసిన బిల్లు చెల్లింపులతో పాటు, నూతనంగా అంచనాలను తయారు చేయడంలో ఆర్అండ్బీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మన ఊరు-మనబడి పథకం ద్వారా సాగుతున్న పనులను ఎందుకు పర్యవేక్షించడం హాజరు కావడం లేదని సభ్యులు ప్రశ్నించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**